మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 13-11-2025 | సంపుటి : 14 | సంచిక :157 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 13-11-2025 | Volume :14 | Issue:157 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066




## ఈ రోజుల్లో రిగ్గింగ్ అసాధ్యం

### పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సవాలు!

**హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఘటనలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్ పార్టీ, ఎన్నికల్లో తమ ప్రత్యర్థులైన కాంగ్రెస్‌పై రిగ్గింగ్ ఆరోపణలు చేస్తూ, ఇది అన్యాయమైన ఎన్నికల ప్రక్రియ అని ప్రకటించింది. ఈ ఆరోపణలు ఎన్నికల సమయంలో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా ఉండగా, నాయకులు దీన్ని 'ఎన్నికల మోసం'గా అభివర్ణించారు. ఈ ఘటనలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ట్విస్ట్ తీసుకొచ్చాయి, మరియు ప్రత్యేకించి హైకోర్టు జోక్యం ద్వారా ఎన్నికలు ముందుకు సాగాయి. ఈ సందర్భంలో కాంగ్రెస్ నాయకత్వం తమ వైపు చూపులు మళ్లించడం ఆసక్తికరంగా మారింది.

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆరోపణలను పూర్తిగా తిప్పికొట్టు కుంటూ, ఇది 'పాత జమానా కథలు' అని తీవ్రంగా వ్యాఖ్యానించారు. మీడియా తో చిట్‌చాట్‌లో మాట్లాడిన గౌడ్, రిగ్గింగ్ చేయడం ఇప్పుడు పాసిబుల్ కాదని, ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే అత్యంత పారదర్శకంగా ఉందని స్పష్టం చేశారు. నాయకులు ఓడిపోతున్న బాధలోనే ఇలాంటి మాటలు చెప్పుకుంటున్నారని, ఇది వారి రాజకీయ ఫ్రస్ట్రేషన్‌కు ఒక రూపమని ఆయన హాస్యంగా చెప్పారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలోని ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి, మరియు ఎన్నికల ఫలితాలపై తమ ధైర్యాన్ని చూపిస్తున్నాయి.

హైకోర్టు ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు ముందుకు సాగుతున్న నేపథ్యంలో, మహేశ్ గౌడ్ స్థానిక ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిటిక్స్‌కు కొత్త దిశను చూపిస్తాయని, ప్రజలు మళ్లీ తమవైపు తిరగడమే కాదు, మరింత బలంగా మద్దతు చూపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోపణలు ఎన్నికల వాతావరణాన్ని గందరగోళం చేయడానికి ఉద్దేశించినవేనని, కానీ అవి ప్రజల మనసుల్లో ప్రభావం చూపలేవని గౌడ్ స్పష్టం చేశారు. ఈ సందర్భం రాజకీయ పోటీలో న్యాయం మరియు పారదర్శకత

2లో

# తెలంగాణ యువతకు

# గెలుపు రంగులు



**హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, యువత ఆశలను మరింత బలపరచేందుకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోంది. ఈ ప్రత్యేక చొరవ ద్వారా సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అన్ని వైపులా మద్దతు అందిస్తున్నారు. పథకం ప్రారంభమైన రోజు నుంచే వేలాది మంది యువకులు దీని లబ్ధిదారులుగా మారారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, మానసిక ధైర్యాన్ని కూడా పెంచే ప్లాట్‌ఫారమ్‌గా మారింది. ప్రభుత్వం ఈ పథకాన్ని మరింత విస్తరించాలని కోరుకుంటున్నారు.

తాజాగా విడుదలైన సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ ఫలితాల్లో ఈ పథకం ద్వారా మద్దతు పొందిన 43 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూవ్ దశకు అర్హత సాధించారు. ఈ విజయం యువతలో ఉత్సాహాన్ని మరింత పెంచింది మరియు పథకం సత్ఫలితాలను స్పష్టంగా చూపించింది. ఈ అభ్యర్థులు వివిధ జిల్లాల నుంచి వచ్చినవారు, వారి కష్టపడిన ప్రయత్నాలకు ఇది గొప్ప గుర్తింపు. ఈ సందర్భంలో ప్రభుత్వం యువతను మరింత ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా రూపొందిస్తోంది. ఈ ఫలితాలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమై, మరిన్ని మందిని పరీక్షల వైపు మళ్లించాయి.

సింగరేణి కోల్ మైన్స్ కంపెనీ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రామ్ ద్వారా ఈ 43 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో ప్రతి ఒక్కరికీ రూ. లక్ష ప్రోత్సాహకాన్ని అందించనున్నారు. ఈ సహాయం వారి ఇంటర్వ్యూ సిద్ధతలకు మరింత బలం చేకూర్చనుంది మరియు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. సింగరేణి చొరవలు రాష్ట్ర యువత అభివృద్ధికి ఎలాంటి కృషి చేస్తున్నాయో ఇది మరింత స్పష్టం చేస్తోంది. ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ, యువతకు మరింత మద్దతు ఇవ్వాలని సూచించారు. ఈ ప్రోత్సాహకం వితరణ కార్యక్రమం త్వరలోనే జరగనుంది.

అంతేకాకుండా, ఢిల్లీలో ఈ అభ్యర్థులకు ఉచిత వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు, మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించి వారి నైపుణ్యాలను మెరుగుపరచనున్నారు. ఈ సౌకర్యాలు వారు ఇంటర్వ్యూ దశలో మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా చేస్తాయి. పథకం ద్వారా అందించే ఈ సమగ్ర మద్దతు, యువత ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని సూచిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలనే ఆశతో, ఈ చొరవ రాష్ట్ర యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది.

## క్షమించండి..

### మళ్లీ ఇలా చేయను..ప్రకాష్ రాజ్



దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆటకట్టించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయి. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం.. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులను విచారణ జరిపేందుకు, వాటిపై దర్యాప్తు చేసేందుకు ఇప్పటికే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలకు నోటీసులు పంపించి.. విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. సిట్ ఆదేశాలతో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్?లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలు ఒక్కొక్కరుగా సిట్ ముందు హాజరై తమ స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. తాజాగా నటుడు ప్రకాష్‌రాజ్ కూడా సిట్ అధికారుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

బుధవారం సాయంత్రం సిట్ విచారణకు హాజరైన నటుడు ప్రకాష్‌రాజ్.. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో తన వాంగ్మూలం ఇచ్చారు. సీఐడీ కార్యాలయంలో అధికారులు ఆయనను పలు కోణాల్లో ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఇక సిట్ విచారణ తర్వాత మీడియాతో మాట్లాడిన ప్రకాష్‌రాజ్.. క్షమాపణలు చెప్పారు. 2016లో ఓ బెట్టింగ్ యాప్ ప్రమోషన్

2లో

## ఢిల్లీ బాంబు పేలుళ్లు..

### వారిపై రఘునందన్ రావు ఫైర్

**సంగారెడ్డి జిల్లా, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్) :** ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు. అయితే పేలుళ్ల ఘటనలో ఎవరున్నా వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 12 మంది చనిపోయారు. అయితే, ఢిల్లీ బాంబు పేలుళ్ల ఘటనపై బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో బీజేపీ ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.



ఇవాళ(బుధవారం)సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా సంగారెడ్డిలోని ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు 'సర్దార్ - ఏక్తా' పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో మెదక్ ఎంపీ

2లో

## నా ఉద్దేశం అది కాదు..

**నాగార్జున కుటుంబాన్ని బాధ పెట్టాలని ఆ వ్యాఖ్యలు చేయలేదు :**

**హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్) :** ప్రముఖ టాలీవుడ్ నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని అన్నారు. ఈ మేరకు ఆమె ఎక్స్?లో ఓ పోస్టు పెట్టారు.

'నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బంది పెట్టాలని కానీ, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కానీ నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా' అని మంత్రి



కొండా సురేఖ ఆ పోస్టులో పేర్కొన్నారు.అసలేం జరిగింది : 2024 అక్టోబరు 2 హైదరాబాద్?లోని లంగర్?హౌస్?లో మంత్రి కొండా సురేఖ మీడియాతో

2లో

## టీమిండియాలో

## హైదరాబాద్ కుర్రాడు!




**ఇంటర్నెట్ డెస్క్:** టీమిండియా అండర్-19 జట్టుకు హైదరాబాద్ కుర్రాడు ఎంపికయ్యాడు. నాంపల్లిలోని మల్లెపల్లికి చెందిన ఈ యువ క్రికెటర్ మహ్మద్ అబ్దుల్ మాలిక్ ప్రస్తుతం ఫాస్ట్ బౌలర్‌గా రాణిస్తున్నాడు. ఇటీవలే జరిగిన వినూ మన్కడ్ ట్రోఫీలో తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నాడు.

2లో

### యూపీఎస్సీ సివిల్స్ అభ్యర్థులకు సీఎం రేవంత్ తీపికబురు..

## వారికి మరో రూ.లక్ష చొప్పున సాయం!



హైదరాబాద్, నవంబర్ 12: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (%ఖూాజ%) సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్స్ (%జూజు% 2025) మెయిన్ ఫలితాలు బుధవారం (నవంబర్ 12) విడుదలైన సంగతి తెలిసిందే. తదుపరి దశ అయిన ఇంటర్వ్యూకి మొత్తం 2,736 మంది అభ్యర్థులు హాజరైనట్లు యూపిఎస్సీ ప్రకటించింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

యూపీఎస్సీ మెయిన్స్ 2025 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన

2లో

### డీజీపీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు

## సరికాదన్న పోలీసు అధికారుల సంఘం

**హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రాష్ట్ర డీజీపీని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఖండించింది. డీజీపీ శివధర్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదని సంఘం పేర్కొంది. గతంలో ఎన్నడూ లేనంత అప్రమత్తతతో పోలీసు వ్యవస్థ పనిచేస్తోందని తెలిపింది. రాష్ట్ర పోలీసు విభాగం చట్టానికి, ప్రజలకు ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేసింది. పోలీసు శాఖ నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తిస్తోందని సంఘం పేర్కొంది.కేటీఆర్ ప్రస్తావించిన అన్ని ఘటనల్లో చట్ట ప్రకారం, నిష్పక్షపాతంగానే కేసులు నమోదు చేసినట్లు పోలీసు అధికారుల సంఘం తెలిపింది. డీజీపీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ ఉపసంహరించుకుని, పత్రికా ముఖంగా క్షమాపణ కోరాలని డిమాండ్ చేసింది. సంస్కారయుతంగా, సభ్యతతో ప్రశ్నించాలని గుర్తు చేస్తున్నట్లు



పేర్కొంది.పోలీసు శాఖకు పింక్, రెడ్ బుక్ అంటూ ఏమీ లేదని,

2లో

# ఈ రోజుల్లో రిగ్గింగ్ అసాధ్యం

## పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సవాలు!

ముఖ్యమనే సందేశాన్ని ఇస్తోంది. చివరిగా, క్యాబినెట్ విస్తరణపై మాట్లాడిన మహేశ్ గౌడ్, ఇది ముఖ్యమంత్రి మరియు అధిష్ఠానం చూసుకునే అంశ మని, త్వరలో సానుకూల పురోగతి ఉంటుందని సూచించారు. ఈ విస్తరణ రాష్ట్ర పాలిటిక్స్‌కు కొత్త ఊపును ఇస్తుందని, కాంగ్రెస్ పార్టీ మరింత బలపడి, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి ముందుకు సాగుతుందని ఆయన చెప్పారు. %దీ=ా% ఆరోపణలు ఎంతే ఉన్నా, కాంగ్రెస్‌లోని ఐక్యత మరియు ప్రజల మద్దతు ద్వారా అవి ఎదుర్కొనే బలం ఉందని గౌడ్ ధైర్యంగా ప్రకటించారు. ఈ చర్చలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి మార్గం సుగమం చేస్తున్నాయి.

# క్షమించండి.. మళ్లీ ఇలా చేయను..ప్రకాష్‌రాజ్

చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత ఆ బెట్టింగ్ యాప్.. 2017లో గేమింగ్ యాప్‌గా మారినట్లు వెల్లడించారు. దీంతో ఆ యాప్‌తో తాను చేసుకున్న ఒప్పందాన్ని అప్పుడే రద్దు చేసుకున్నట్లు పేర్కొన్నారు.అయితే తెలిసి చేసినా.. తెలియకుండా చేసినా తప్పు తప్పేనని ఈ సందర్భంగా ప్రకాష్‌రాజ్ అంగీకరించారు. కాబట్టి దీనిపై తాను క్షమాపణ కోరుతున్నానని.. ఈ బెట్టింగ్ యాప్ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు ట్రాన్సాక్షన్లను సిట్ అధికారులకు అందించినట్లు తెలిపారు. ఎంతోమంది యువత ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. దీంతో వారిని నమ్ముకున్న కుటుంబ సభ్యులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు.

కష్టపడితేనే ప్రతిఫలం ఉంటుందని.. కష్టపడితేనే డబ్బులు వస్తాయనిప ప్రకాష్‌రాజ్ తెలిపారు. కాబట్టి అందరం కష్టపడి పని చేసుకుందామని సూచించారు. ఈ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌కు సంబంధించిన విషయంలో తనను క్షమించాలని.. ఈ సందర్భంగా మీడియా ముందు అభిమానులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు చేయనని స్పష్టం చేశారు.బెట్టింగ్ యాప్‌లకు చాలా మంది సినీ సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు ప్రమోషన్ చేయడంతో.. చాలా మంది యువకులు డబ్బు కోసం ఆశపడి.. వాటికి బానిసలై ప్రాణాలు తీసుకుంటున్నారని రాష్ట్రవ్యాప్తంగా చాలా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కావడంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ కేసులను అన్నింటినీ విచారణ జరిపేందుకు.. సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేసింది. ఆయా కేసుల్లో సినీ నటులు విజయ్ దేవరకొండతోపాటు దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, మంచు లక్ష్మి సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు.

# నాగార్జున కుటుంబాన్ని బాధ పెట్టాలని ఆ వ్యాఖ్యలు చేయలేదు : కొండా సురేఖ

మాట్లాడుతూ, బీఆర్?ఎస్? నేత కేటీఆర్?పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్? మంత్రిగా ఉన్న సమయంలో అనేక మంది సినిమా హీరోయిన్ల జీవితాలతో ఆడుకున్నారని ఆరోపించారు. సమంత-నాగ చైతన్య విడిపోవడానికి కారణం కేటీఆర్? అని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గతంలో ఫోన్? ట్యాపింగ్? ద్వారా అందరినీ ఇబ్బందులకు గురి చేశారన్నారు. హీరోయిన్స్? తొందరగా పెళ్లిళ్లు చేసుకుని, సినిమాలు విడిచి వెళ్లిపోవడానికి కేటీఆర్?నే కారణమని ఆరోపణలు చేశారు. ఈ విషయంపై స్పందించిన సినీ నటి సమంత అప్పుడు ఎక్స్? వేదికగా స్పందించి తన విడాకులు వ్యక్తిగత విషయమని చెప్పారు. ఈ మాటలపై నటి సమంతకి మంత్రి కొండా సురేఖ క్షమాణలు చెప్పారు.మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువు నష్టం : ఆ తర్వాత తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య-సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై సినీ హీరో నాగార్జున గతంలో నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్? పరువునష్టం దావా వేశారు. ఆమె తమ ఫ్యామిలీ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నాగార్జున గతంలో ఫైల్? చేసిన పిటిషన్?లో కోరారు. ఈ పిటిషన్?పై విచారణ చేపట్టిన న్యాయస్థానం మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. తాజాగా నాగార్జున, ఆయన కుటుంబంపై చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ ఉపసహరించుకుంటున్నానని ఎక్స్? వేదికగా పోస్టు చేశారు.

# టీమిండియాలో హైదరాబాద్ కుర్రాడు!

ఈ టోర్నీలో మాలిక్ అత్యధిక వికెట్లు తీసి టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు.అదే నా కల..పాఠశాల స్థాయి నుంచే క్రికెట్‌లో సత్తా చాటుతున్న మాలిక్‌కు 2022లో హైదరాబాద్ అండర్-16 జట్టులో చోటు దక్కింది. విజయ్ మర్చంట్ ట్రోఫీలో రాణించిన మాలిక్.. ఓ ట్రిపుల్ సెంచరీ సహా 511 పరుగులు సాధించాడు. ఈ ప్రదర్శనతో అతడికి మంచి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం మాలిక్ హైదరాబాద్‌లోని ఓ డిగ్రీ కాలేజీలో బీకామ్ చదువుతున్నాడు.'టీమిండియా తరఫున ఆడాలనేదే నా కల. ప్రస్తుతం నా ప్రదర్శన, లభిస్తున్న అవకాశాలు ఆ దిశగా నేను వేస్తున్న తొలి అడుగు. అండర్ 19లోకి వస్తే ఐపీఎల్ ఆడే అవకాశాలు కూడా మెరుగవుతాయి. ప్రస్తుతం ఈ అవకాశం నాకు ఎంతో గౌరవంగా అనిపిస్తోంది' అని మాలిక్ వెల్లడించాడు. అయితే అఫ్గానిస్తాన్ అండర్-19 జట్టుతో జరిగే సిరీస్‌కు బీసీసీఐ ఇరు జట్లను ప్రకటించింది. దీంట్లో మాలిక్ చోటు దక్కించుకున్నాడు. ఈ సిరీస్ నవంబర్ 17 నుంచి బెంగళూరులో ప్రారంభం కానుంది.

# డీజీపీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదన్న పోలీసు అధికారుల సంఘం

తమకు ఉన్నదల్లా పోలీసు బుక్ మాత్రమేనని, చట్ట ప్రకారం నడుచుకోవడమే తమ విధి అని డీజీపీ శివధర్ రెడ్డి ఇటీవల అన్నారు. డీజీపీ చేసిన వ్యాఖ్యలను విమర్శిస్తూ, కేటీఆర్ ఉపయోగించిన భాషపై రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది.

# యూపీఎస్సీ సివిల్స్ అభ్యర్థులకు సీఎం రేవంత్ తీపికబురు..

అభ్యర్థులకు ప్రభుత్వం రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. సివిల్స్? సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు గత ఏడాది రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది కూడా ఈ పథకం కింద సింగరేణి సంస్థ అధ్వర్యంలో 202 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది.

రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 43 మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్? ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. వీరందరికీ గతేడాది మాదిరిగా ఈసారి కూడా ఇంటర్వ్యూలకు సన్నద్ధం అయ్యేందుకు మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం అందించనున్నారు.

# ఢిల్లీ బాంబు పేలుళ్లు.. వారిపై రఘునందన్ రావు ఫైర్

రఘునందన్ రావు, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. బాంబు పేలుళ్లతో బీజేపీకీ ఏం సంబంధమని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికలు వస్తే బ్లాస్టులు జరుగుతున్నాయని కొంతమంది సోషల్ మీడియాలో నీచంగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఎంపీ రఘునందన్ రావు.ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదని స్పష్టం చేశారు. పేలుళ్లకు కారణమైన వారి వెనుక బీజేపీ హస్తం ఉందని ఎవరైతే నీచంగా మాట్లాడుతున్నారో.. ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని హితవు పలికారు. అలాంటి వ్యక్తులను ఎవరూ సమర్థించవద్దని సూచించారు. చేతిలో ఫోన్ ఉందని కొంతమంది ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. బాంబులు పేల్చాలని ఓ వర్గం వాళ్లు కుట్ర పన్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.

# ప్రముఖ కవి గేయ రచయిత అందే శ్రీ కి ఘనంగా నివాళి

**తిరుమలగిరి నవంబర్ 12. నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోనిపద్మ శాలి కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు పులిమాటి వెంకన్న అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత,మట్టి మనుషుల యెతలను పాటలుగా మలచి జనాన్ని జాగృతం చేసిన మహాకవి అందే శ్రీ చిత్రపటానికి పుష్పగుచ్ఛాలుంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అందెశ్రీ మట్టి పొరల్లోంచి పుట్టుకొచ్చిన సహజ కవి అని, ఆయన తెలంగాణ ఉద్యమానికి కాకుండా మానవ సమాజంలో చైతన్యాన్ని రగిలించే కవిత్వాన్ని సాహిత్యాన్ని పాటల పద్యాల కతాంశాల రూపంలో అందించి న మహాకవి అని కొనియాడారు. తెలంగాణ సాహిత్య రంగంలో తరగని గని అందెశ్రీ. నేటి సమాజంలో అందెశ్రీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు. మలిదశ ఉద్యమంలో అందెశ్రీ చేసిన సేవలతో పాటు ఉద్యమ గీతాలు ప్రజలను ఎంతో చైతన్యవంతం చేశాయని ఆయన అన్నారు ఆనాటి ఉద్యమ గీతాలే నేడు ఏర్పడ్డ తెలంగాణకు నాంది అని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అందెశ్రీ జయ జయహే తెలంగాణ అనే గీతాన్ని రచించి గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు, అందెశ్రీ మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని అన్నారు ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో . తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు బి వెంకటేశ్వర్లు ఎండి రెహమాన్ అలీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి చాంద్ పాషా



తిరుమలగిరి మండల శాఖ ప్రధాన కార్యదర్శి వంగరి బ్రహ్మం గౌరవ అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి ,ఎనగందుల రవి ,వంగరి కోటయ్య,అక్కల ఉప్పలయ్య, వెంగలీ మధు,పొట్టబత్తుల శంబయ్య,వంగరి సోమకృష్ణ,వంగరి రమేష్,కస్తూరి కృష్ణ,కోట రాములు. తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలంలోని దేవరుప్పుల గ్రామంలోనీ రైతు వేదిక వద్ద, రైతులతో ప్రత్యేక సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు శ్రీ భూమి సునీల్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశాన్ని లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలను చుట్టాలు చేయడం అనే లక్ష్యంతో నిర్వహించారు.ఈ సమావేశంలో శ్రీ భూమి సునీల్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుమహేష్ (రైతు కమిషన్ అధికారి లీఫ్స్ సంస్థ ప్రతినిధులు న్యాయవాదులుజీవన్.అభిలాష్.మల్లేశ్.ప్రవీణ్.రసందీపు.

ఈ సందర్భంగా. భూమి సునీల్ రైతులతో 6 కీలక అంశాలపై చర్చించారు.భూమి సమస్యలు విత్తనం సాగునీటి సమస్యలుపంట రుణాలు.పంటల బీమామార్కెట్ సంబంధిత సమస్యలు వాటిపై ఉన్న చట్టపరమైన వివరాలను సూటిగా, స్పష్టంగా అందించారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో, జనగాం జిల్లా దేవరుప్పుల మండలం వ్యవసాయ అధికారులు, మరియు మండల రెవెన్యూ అధికారి తహసీల్దార్ అండాలు , మండల వ్యవసాయ అధికారి ఏడిఏ పరశు రాం నాయక్, ఏవో శ్రీ దివ్య, ఏఈఓ లు శ్రీ సంతోష్ , సాయి కిరణ్ , శ్రీ భాస్కర్, శ్రీ సాగర్ అధికారులు మరియు మండలంలోని రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి



**ధర్మసాగర్, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్):**మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మండల విద్యాధికారి రాంధన్‌గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి సభ్యుడు, మండల కార్యదర్శి సిపతి వినయ్ మాట్లాడుతూ "మండలంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కొరతతో పాటు పలు విషయాలకు ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల శుభ్రత కోసం శాశ్వత హాజరు దారులు, పరిశుభ్రకర్తల నియామకంతో పాటు ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, గ్రంథాలయాలు, తాగునీటి సౌకర్యం లేని పాఠశాలల్లో తక్షణం మౌలిక వసతులు కల్పించాలని" ప్రభుత్వాన్ని కోరారు.అలాగే మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని విమర్శించారు. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశ సంఖ్య 42 ప్రకారం ఫీజుల నియంత్రణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హతలేని ఉపాధ్యాయులు బోధించే పాఠశాలలు, పరీక్షా ప్రమాణం లేని బస్సులను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు.'ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని సిపతి వినయ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, రితీష్, విజయ్, సురేష్, రాజు, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నై-నర్సాపూర్ వందే భారత్ స్టార్ట్..! టైమింగ్స్ తెలుసా?

**నమస్తే హైదరాబాద్** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో వందే భారత్ రైళ్లకు ఆదరణ రోజురోజుకూ పెరుగుతోంది. ప్రయాణికుల నుంచి కొత్త హాల్ట్‌ల కోసం డిమాండ్లు కూడా పెరుగుతున్నాయి.ఇదే నేపథ్యంలో చెన్నై%-%విజయవాడ మధ్య నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నరసాపురం వరకు పొడిగించాలని భూపతిరాజు శ్రీనివాసవర్మ నియోజకవర్గ ప్రజలు కోరారు. ఈ డిమాండ్‌కు రైల్వే శాఖ అంగీకరించడంతో, ఈ రోజు నుంచే చెన్నై%-%విజయవాడ వందే భారత్ రైలు నరసాపురం వరకు విస్తరించి ప్రయాణిస్తోంది.వందే భారత్ రైలు మార్గం పొడిగింపుతోపాటు కొత్త టైమింగ్స్‌ను దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.దీని ప్రకారం, చెన్నై సెంట్రల్ నుంచి నరసాపురం వైపు వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 20677) ఉదయం 5.25కు బయలుదేరుతుంది. ఇది రేణిగుంటకు ఉదయం 7.05కు, నెల్లూరుకు 8.29కు, ఒంగోలుకు 9.43కు, తెనాలికి 11.08కు, విజయవాడకు 11.40కు, గుడివాడకు 12.29కు, భీమవరం టౌన్‌కు మధ్యాహ్నం 1.14కు చేరుకొని, చివరగా నరసాపురానికి మధ్యాహ్నం 2.10కు చేరుకుంటుంది.తిరుగు ప్రయాణంలో, వందే భారత్ రైలు నంబర్ 20678 మధ్యాహ్నం 2.50కు నరసాపురం నుంచి బయలుదేరుతుంది. ఇది 3.19కు భీమవరం టౌన్, 4.04కు గుడివాడ, 4.50కు విజయవాడ, 5.19కు తెనాలి, 6.29కు ఒంగోలు, 7.39కు నెల్లూరు, 9.50కు రేణిగుంట మీదుగా ప్రయాణించి రాత్రి 11.45కు చెన్నై సెంట్రల్ స్టేషన్ చేరుకుంటుంది.



# అయ్యప్ప ఆశీస్సులు అందరిపై వుండాలి -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, నవంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.
మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ లో బాలు గురు స్వామి ఆధ్వర్యంలో జరిగిన 8వ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప దీక్షలు పవిత్రమైనవని అయ్యప్పను కొలిచిన వారికి అన్నీ మంచి జరుగుతాయని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ , మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి , కాలనీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పిల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కు హాజరు కానీ వ్యక్తి ని జైలు కు తరలించిన తిరుమలగిరి ఎస్సై



**తిరుమలగిరి, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** ముత్తిరెడ్డిగూడెం, మోట కొండూరు మండలం, భువన యాదాద్రి జిల్లా కి చెందిన వ్యక్తి మరుపల్లి సత్యనారాయణ తండ్రి నరసింహ అనే వ్యక్తి కొంతకాలంగా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేసులలో తుంగతుర్తి కోర్టుకు హాజరు కానందుకు తుంగతుర్తి మేజిస్ట్రేట్ శ్రీ గౌస్ పాషా నాన్ బెయిలబుల్ వారంట్ జారీ చేశారు. బుధవారం తిరుమలగిరి పోలీస్ సిబ్బంది అతనిని పట్టుబడి చేసి గౌరవ తుంగతుర్తి కోర్టు ముందు హాజరుపరచగా అట్టి వ్యక్తిని సబ్ జైలు సూర్యాపేట కు తరలించారని తిరుమలగిరి ఎస్ ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, నవంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.
అందులో భాగంగానే బుధవారం పరమేశ్వర్ రెడ్డి ,రజితపరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ శ్రీరామణపురం లో విస్తృతంగా పర్యటించారు. శ్రీరామణపురం కాలనీలో రూ.98 లక్షలతోలిజరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను డి.ఈ. వీనల్ గౌడ్ ,ఏ.ఈ.రాజ్ కుమార్ ,డి.ఈ. సాయి తరుణ్ లతో కలిసి పరిశీలించారు.రామంతాపూర్ శ్రీరమణ పురం,చర్చి కాలనీ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. తొందరలోనే సీసీ రోడ్లు పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీరామణపురం కాలనీ అధ్యక్షులు రాములు ,పి. రాఘవేందర్,లుకాస్,పోలిశెట్టి సుధాకర్, జానీ,బాల ,బాబురావు ,సల్లా ప్రభాకర్ రెడ్డి,రత్నారెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ,సత్తి రెడ్డి ,పూస శ్రీనివాస్ ,లుధు రెడ్డి,హనుమంత రెడ్డి, సందీప్ భాస్కర్ ,సంతోష్ ,పాండు ,సురేష్ ,ఆనంద్ ,కృష్ణ ,రాజు సాయిబాబా,టీ నవీన్ కుమార్ ,బాలస్వామి జార్జ్ ,వినయ్, సోమశేఖర్ రెడ్డి, డేవిడ్ ,వినోద్, సాయి,,లింగం, సాయి బాబా,యాదయ్య, కృష్ణ స్వామి, వెంకటరెడ్డి, లింగస్వామి, హరిప్రసాద్, రామకృష్ణ, జయపాల్ రెడ్డి, వినోద్, ఆరోగ్యమ్మ, లక్ష్మి, మల్లమ్మ అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన దొడ్ల వెంకటేష్ గౌడ్.



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**అల్విన్ కాలనీ డివిజన్124 పరిధిలోని ఉషాముళ్ళపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మబండ రైతు బజార్ ఎదురుగా ఉన్నా డంపింగ్ యార్డ్ వద్ద డామేజ్ అయిన రోడ్డు మరమ్మత్తు పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ డంపింగ్ యార్డ్ చిన్న వర్షానికి కూడా రోడ్డు మీద వర్షపు నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించే విధంగా రోడ్డును మరమ్మత్తులు చేసి వర్షపు నీరు నిలవకుండా సాఫీగా వెళ్లేలా పనులు చేపడుతున్నామని తెలియచేసారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి, సమస్య పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

## – ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి బుధవారం శ్రీ సాయిరాం నగర్ కాలనీలో సుమారు 96 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ బాక్స్ ట్రైన్ నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు సీసీ. రోడ్డు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి ఈ. వినీల్ గౌడ్,ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, శ్యామ్, బంటి గౌడ్, శ్రీ సాయిరాం నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, నరసింహ, నర్సింగ్ రావు,రూబీ తదితరులు పాల్గొన్నారు.

# రామ్ శంకర్ నగర్ లో సివరేజ్ పైప్ లైన్ పనులను పరివేక్షించిన రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్, నవంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్లోని రామ్ శంకర్ నగర్ ప్రాంతంలో జరుగుతున్న సివరేజ్ పైప్ లైన్ పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు హెచ్ఎండబ్ల్యూఎస్ జి.ఎం. సంతోష్ కుమార్, మేనేజర్ రవీందర్ లతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. కార్పొరేటర్ ఇచ్చిన హామీ మేరకు రామ్ శంకర్ నగర్ లేన్ నం-4 లో సివరేజ్ పైప్ లైన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రాంశంకర్ నగర్ వంటి లోతట్టు ప్రాంతాలు గత కొన్ని సంవత్సరాలుగా మురుగు నీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి ఈ సమస్యను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో పనులను ప్రారంభించామని, ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యమని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బద్రీనాథ్, అనిల్ కుమార్, రఘునాథ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తడిచిన ధాన్యానికి రైతులకు ఊరట.. తెలంగాణ ప్రభుత్వం భరోసా



తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక వర్షాల కారణంగా ధాన్యం తడిచినప్పటికీ, రైతులకు ఆందోళన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తడిచిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని ఆయన ప్రకటించారు. సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి మండలంలో పర్యటన సందర్భంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. రైతులకు సత్వరమే ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో అద్భుతమైన రికార్డు సృష్టించిందని మంత్రి గర్వంగా చెప్పారు. ఒకే సీజన్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసిన ఘనత తెలంగాణకు దక్కిందని ఆయన వివరించారు. భారతదేశ చరిత్రలో ఇది ఒక అసాధారణ విజయమని, రైతుల కష్టానికి గుర్తింపుగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ సాఫల్యం రాష్ట్ర వ్యవసాయ విధానాల సమర్థతను సూచిస్తుందని ఆయన ఉద్ఘాటించారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా తుప్పటి శివకుమార్ నియామకం



హైదరాబాద్, నవంబర్ 12 ( నమస్తే హైదరాబాద్): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన తుప్పటి శివకుమార్ ని తెలంగాణా రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమించినట్లు హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా తుప్పటి శివకుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమించినందుకు చైర్మన్ మాధవ్, నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు ధన్యవాదాలు తెలియజేశారు. నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని పేర్కొన్నారు. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. పదవి స్వీకరించిన సందర్భంగా సంస్థ సభ్యులు, పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అరకులోయ ఆస్పత్రిలో సెల్ ఫోన్ చోరీ



**నమస్తే హైదరాబాద్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ ప్రభుత్వ ఆస్పత్రిలో సెల్ ఫోన్ దొంగతనం కలకలం రేపింది. ఆస్పత్రిలోకి అర్థరాత్రి సమయంలో ఓ ఆగంతకుడు చొరబడ్డాడు. ఆస్పత్రిలోని రోగులు అందరూ మంచి గాఢ నిద్రలో ఉన్న సమయంలో లోనికి ప్రవేశించాడు. ఓ వార్డులోకి చొరబడిన దుండగుడు.. అందులోని రోగుల మొబైల్ ఫోన్ ఎత్తుకెళ్లాడు. అయితే ఈ వ్యవహారం మొత్తం ఆసుపత్రిలోని సీసీ కెమెరాల్లో రికార్డైంది. దీంతో ఇతగాడి యవ్వారం బయటకు వచ్చింది. మరోవైపు పుటేజీ ఆధారంగా దొంగను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. అయితే ఈ వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. దీంతో స్థానికులు మండిపడుతున్నారు. ఆస్పత్రిలో భద్రతా ఏర్పాట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆగంతకుడు రాత్రివేళ ఆస్పత్రిలోకి చొరబడి సెల్ ఫోన్ చోరీ చేశాడంటే.. అది భద్రతా సిబ్బంది వైఫల్యమేనని మండిపడుతున్నారు.

మరోవైపు రద్దీ ప్రాంతాల్లో సెల్ ఫోన్లు చోరి చేసి వాటిని విదేశాలకు తరలించే ముఠాలు ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాల్లో సంచరిస్తున్నాయని పోలీసులు చెప్తున్నారు. ఇటీవల హైదరాబాద్?లో జరిగిన ఘటనతో ఈ వ్యవహారం, ఇలాంటి దందా తెరపైకి వచ్చింది. డీసీపీ స్థాయి అధికారిపైనే ఇలాంటి దొంగల ముఠా దాడి చేయటంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సినిమా థియేటర్లు, బస్టాండులు, రైల్వేస్టేషన్ల వంటి రద్దీ ప్రాంతాల్లో.. మొబైల్ ఫోన్స్ చోరీ చేయడం.. ఆ తర్వాత మోడల్ ఆధారంగా వాటిని విదేశాలకు తరలిస్తున్నట్లు తెలిసింది. చోరీ చేసిన ఫోన్ల ఐఎంఈఐ నంబర్లను మార్చేసి సూడాన్ వంటి దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు సమాచారం. ఆఫ్రికాలోని దక్షిణ సూడాన్ వంటి దేశాలలో ఈ తరహా ఫోన్లను సెకండ్ హ్యాండ్ ఫోన్ల కింద అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు. అంతర్యుద్ధం కారణంగా అక్కడ ఇలాంటి ఫోన్లకు డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు పోగొట్టుకున్న, చోరీకి గురైన సెల్ ఫోన్లను రికవరీ చేసేందుకు ఏపీ పోలీసులు పోర్టల్‌తో పాటుగా ఒక ప్రత్యేక చాట్‌బాట్ సేవలను ఉపయోగిస్తున్నారు. వీటి సాయంతో.. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన పని లేకుండానే ఇంట్లో కూర్చొని ఫిర్యాదు చేయవచ్చు. ఒకవేళ ఫోన్ పోగొట్టుకుంటే పోలీసుల అధికారిక వెబ్ సైట్ సందర్శించాలి. అక్కడ మీరు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. అలాగే బ్లాక్ చేయడానికి అభ్యర్థన పంపాలి. ఆ తర్వాత వీలైనంత త్వరగా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. దీంతో ఫోన్ రికవరీ చేయడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.

## నిబంధనలు ఉల్లంగిస్తున్న వాహనాలపై పెనాల్టీ విధించాలన్న మంత్రి



రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై భారీగా పెనాల్టీ విధించాలని స్పష్టం చేశారు. ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్ అయ్యేలా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. బుధవారం ఆయన రవాణా శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిరంతరం ఉండేలా ప్రణాళికను రూపొందించుకుని, దానిని నిక్కచ్చిగా అమలు చేయాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్ సేఫ్టీ మంత్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా ఆటోలకు అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆయన అన్నారు

# ఏపీని ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యం




**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో గుడ్ న్యూస్ అందనుంది. గురువారం ఉదయం 9 గంటలకు ఏపీకి శుభవార్త అందనుంది. ఈ విషయాన్ని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా నారా లోకేష్ ఈ విషయాన్ని ప్రకటించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా పలు సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ సంస్థలతో పాటుగా పలు అంతర్జాతీయ సంస్థలు కూడా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించాయి. ఈ క్రమంలోనే ఏపీలో పెట్టుబడులకు సంబంధించి గురువారం ఉదయం మరో కీలక ప్రకటన వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంత్రి నారా లోకేష్ చేసిన ట్వీట్‌తో ఇప్పుడు ఈ విషయంపై చర్చ జరుగుతోంది.

"2019లో కొత్త ప్రాజెక్టులను నిలిపివేసిన ఒక సంస్థ.. తుపానులా రేపు ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వస్తోంది. వారు ఎవరంటే.. పూర్తి వివరాలు రేపు ఉదయం 9 గంటలకు.. వేచి ఉండండి!!" అంటూ నారా లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'బిగ్ అన్‌వీల్' అంటూ చేసిన ఈ పోస్టు చేసిన నారా లోకేష్.. అనే హ్యాష్‌ట్యాగ్స్ జతచేశారు. ఈ నేపథ్యంలో ఏదా కంపెనీ అనే దానిపై నెట్టింట చర్చ జరుగుతోంది. కొంతమంది లులు గ్రూప్ ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు. అయితే లులు గ్రూప్ కోసం ఇప్పటికే విశాఖ, విజయవాడలో ప్రభుత్వం భూములు కేటాయించింది. ఇక్కడ లులు షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేయనున్నారు. దీనిపై గత కొంతకాలంగా చర్చ కూడా జరుగుతోంది. దీంతో ఏదా కంపెనీ అంటూ నెటిజనం చర్చించుకుంటున్నారు. నారా లోకేష్ ప్రకటించిన ఆ సంస్థ ఏది? ఎంత పెట్టుబడులు పెట్టబోతోంది? అనే అంశాలపై ఆసక్తి నెలకొంది.

మరోవైపు నవంబర్ 14, 15వ తేదీలలో విశాఖలో భాగస్వామ్య సదస్సు జరగనుంది. ఈ సదస్సును ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ సదస్సు ద్వారా లక్ష కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకోవాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో సీఐఐ భాగస్వామ్య సదస్సుపై మంత్రి నారా లోకేష్.. ఢిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడిన నారా లోకేష్.. కంపెనీలు ఏపీని ఎంచుకోవడానికి మూడు కారణాలు ఉన్నాయన్నారు. ఒకటి సీఎం చంద్రబాబు అయితే, రెండోది వేగవంతమైన ప్రక్రియ, మూడోది ఎకో సిస్టమ్ అని వివరించారు. ఈ కారణంగానే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు తమ రాష్ట్రాన్ని ఎంచుకున్నాయన్నారు.

2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో 410 ఎంవోయూలు జరుగుతాయన్న నారా లోకేష్.. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. వీటి ద్వారా ఏడు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని నారా లోకేష్ అంచనా వేశారు.

# దేశ భద్రత.. ప్రతి పౌరుడి బాధ్యత:

**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీలో పేలుడు ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేకెత్తించింది. ఉగ్రకుట్రలో డాక్టర్ల వంటి వారు కూడా ఉండటంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే పోలీసులు 2900 కిలోల పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకోవడంతో పెను ప్రమాదం తప్పిందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. భద్రతా దళాలపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పోలీసులు, నిఘా సంస్థల సిబ్బందిపై ఎక్స్ వేదికగా ప్రశంసలు కురిపించారు. ఎలాంటి పొగడ్తలు ఆశించకుండా నిస్వార్థ సేవ చేస్తుంటారని కీర్తించారు ఎటువంటి గుర్తింపును కోరుకోకుండా పగలు, రాత్రి దేశానికి వారు సేవ చేస్తారని అన్నారు. నిశ్శబ్దంగా వారు చేసుకుపోయే పని వల్ల ఎందరి ప్రాణాలో నిలుస్తున్నాయని కితాబునిచ్చారు. 2,900 కేజీల పేలుడు పదార్థాలు పట్టుబడకపోయి ఉంటే ఏమై ఉండేదో అని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు, నిఘా సంస్థలకు దేశ ప్రజలు సర్వత్రా రుణపడి ఉంటారని చెప్పారు. ఉగ్రవాదం దేశమంతటా వ్యాపిస్తోందని డిప్యూటీ సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. విజయనగరంలో జరిగిన అరెస్టులతో ఐఎస్ఐ భావజాల ప్రేరేపిత ఉగ్రకుట్ర వెలుగులోకి వచ్చిందని అన్నారు. ఎన్ఐఏ, ఇతర సంస్థలు విజయవంతంగా ఈ ఉగ్ర కుట్రను భగ్నం చేశాయని అన్నారు.జాతీయ భద్రత అనేది కేవలం కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. ఇది ఢిల్లీకే పరిమితమని అనుకోకూడదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మొదలు పంచాయతీల వరకూ అందరూ ఉమ్మడిగా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యవస్థ ఓ కంచుకోటగా మరాలని వ్యాఖ్యానించారు. దేశంలోని ప్రతి ప్రాంతం, ప్రతి స్కూలు, ప్రతి పోలిస్ స్టేషన్ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

దేశం బయటి శత్రువుల నుంచి సాయుధ దళాలు కాపాడుతున్నాయని చెప్పిన పవన్..



దేశాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న అంతర్గత విచ్ఛిన్నకర శక్తుల నుంచి కాపాడేది ఎవరిని ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో పౌరులు, ముఖ్యంగా యువత మౌన ప్రేక్షకులుగా ఉండిపోకూడదని హెచ్చరించారు. స్వల్ప విషయాలపై యువత శక్తియుక్తులు వృథా కాకూడదని అన్నారు. మతం, కులం, భాష, ప్రాంతీయ రాజకీయాల వివాదాలపై ప్రజల దృష్టి మళ్లిన సమయంలో భారత దేశ ఆత్మ, సంస్కృతిపై దాడికి బయటి శక్తులు నిరంతరం యత్నిస్తున్నాయని అన్నారు. ఈ సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. అంతిమంగా ప్రతి పౌరుడూ దేశ రక్షణకు బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. అంతా భారతీయులం అన్న విషయం, దేశ భద్రతకే తొలి ప్రాధాన్యం అన్న విషయాలు మర్చిపోకూడదని అన్నారు.

## తెలంగాణలో సీఎం మార్పు ఊహాగానమే.. టీపీసీసీ చీఫ్ స్పష్టీకరణ"



తెలంగాణ రాజకీయ వర్గాల్లో సీఎం మార్పు గురించి జోరుగా ప్రచారం సాగుతున్న నేపథ్యంలో, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ వార్తలను ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానంలో కొత్త సీఎంను నియమించే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలంగా ఉందని, ప్రస్తుత నాయకత్వంలో ఎలాంటి మార్పులూ అవసరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో రాష్ట్రంలో రాజకీయ చర్చలకు తాత్కాలికంగా తెరపడినట్లు కనిపిస్తోంది.

మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి అసంతృప్తి లేదని, అందరూ ఒకే గొడుగు కింద ఐక్యంగా పనిచేస్తున్నారని అన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్‌గా తాను కొనసాగుతామని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పనిచేస్తున్నామని, ఎవరికీ వ్యక్తిగత ఆశలు లేవని చెప్పారు. ఈ వ్యాఖ్యలు పార్టీలో ఐక్యతను సూచిస్తూ, వచ్చే ఎన్నికలపై దృష్టి పెట్టాలనే సంకేతాన్ని ఇస్తున్నాయి.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపై మహేష్ కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పాలనను సమర్థిస్తున్నారని, ప్రతిపక్షాలు విసిరే గాలి వార్తలకు ఆస్కారం లేదని అన్నారు. ఈ ఉపఎన్నికలు కాంగ్రెస్‌కు ఒక మైలురాయిగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

చివరగా, మహేష్ కుమార్ గౌడ్ తన వ్యక్తిగత ఆశయాల గురించి మాట్లాడుతూ, మంత్రి పదవిపై తనకు ఎలాంటి ఆసక్తి లేదని తేల్చిచెప్పారు.

## తెలంగాణ కాంగ్రెస్‌లో పదవీ బాధ్యతల మార్పుబీ నేతల కేటాయింపు ఫలితాలు

కచ్చితంగా, నేను మీ అందించిన టెక్స్ట్‌లోని కొన్ని వాక్యాలను మరింత సులభంగా, స్ఫూర్తిదాయకంగా మార్చి రాసాను, అసలు అర్థం నిలుపుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో ముఖ్యమైన సంస్థాగత మార్పులు చోటుచేసుకున్నాయి. తొమ్మిది కొత్త కార్యదర్శులను నియమించడం %ఎవశ్రీశ్రీవ్%, ఇప్పటికే ఉన్న ఐదు కార్యదర్శుల బాధ్యతలను కూడా పునర్వ్యవస్థీకరించారు.కాంగ్రెస్ అధినేత మల్లికార్జున్ ఖర్గే ఈ మార్పులను ఆమోదించారు. ఈ ప్రకారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు.కొత్తగా నియమితులైన ఏఐసీసీ కార్యదర్శులు ఇలా ఉన్నారు: శ్రీనివాస్ బీవీ (గుజరాత్), టీఎన్ ప్రతాపన్ (పుదుచ్చేరి, లక్షద్వీప్), సంజనా జటావ్ (మధ్యప్రదేశ్), రెహానా రియాజ్ చిష్టి (మహారాష్ట్ర), హినా కవారే, సూరజ్ ఠాకూర్ (పంజాబ్), జెట్టి కుసుమ్ కుమార్ (ఒడిశా), నివేదిత్ ఆల్వా (తమిళనాడు). అలాగే తెలంగాణ పార్టీ వ్యవహారాల పర్యవేక్షణ బాధ్యతను సచిన్ సావంత్ కు అప్పగించారు. వీరందరూ తమ రాష్ట్ర ఇన్-చార్జీలు, ప్రధాన కార్యదర్శులతో కలిసి పార్టీ కార్యకలాపాలు, ప్రచార వ్యూహాలు, క్షేత్ర స్థాయి సమీకరణలను పర్యవేక్షిస్తారు.ప్రస్తుత కార్యదర్శులలో ఉషా నాయుడు మధ్యప్రదేశ్‌కు తిరిగి కేటాయించబడ్డారు. భూపేంద్ర మారావి- జార?ండ్, దేవేంద్ర యాదవ్- గుజరాత్, పర్గత్ సింగ్- జమ్మూ కాశ్మీర్, మనోజ్ యాదవ్- ఉత్తరాఖండ్‌కు మార్పు అయ్యారు. ఈ మార్పులు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సంస్థాగత బలాన్ని పెంపొందించడానికి అవసరమైన వ్యూహాత్మక సమీకరణలకు దోహదం చేస్తాయి.బీజేపీ బలంగా ఉన్న గుజరాత్, మధ్యప్రదేశ్‌కు ఇద్దరు ప్రత్యేక కార్యదర్శులను నియమించడం ప్రత్యేక ప్రాధాన్యత పొందింది. హినా కవారే, సంజనా జటావ్, నివేదిత్



ఆల్వా వంటి యువ, మహిళా నాయకులను ముఖ్య స్థానాల్లో కేటాయించడం నాయకత్వంలో సరికొత్త మార్పును సూచిస్తుంది. 2026లో తమిళనాడు, అస్సాం, పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పునర్వ్యవస్థీకరణ జరిగింది. పర్గత్ సింగ్ వంటి అనుభవజ్ఞులను జమ్మూ కాశ్మీర్‌కు కేటాయించడం, శ్రీనివాస్ బీవీకి గుజరాత్ బాధ్యతను అప్పగించడం ద్వారా కాంగ్రెస్ బీజేపీ ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి సిద్ధమవుతోంది.

# తిరుమలలో అలిపిరి మార్గంలో మాంసాహారం కలకలం



తిరుమలలో మరోసారి అపచారం జరిగింది. పరమ పవిత్రమైన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి పాదాల చెంత మెట్ల మార్గంలో మాంసాహార భోజనం తింటున్న టీటీడీ సిబ్బంది వ్యవహారం బయటపడింది. టీటీడీ కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు మెట్లమార్గంలో ఒకచోట కూర్చొని భోజనం చేస్తున్నారు.. వారి లంచ్ బాక్సుల్లో తీసుకొచ్చిన మాంసాహార భోజనం తింటున్నారు. ఈ విషయాన్ని అటువైపుగా వెళుతున్న భక్తులు కొందరు గుర్తించారు.. పవిత్రమైన తిరుమల చెంత మాంసాహారం ఎందుకు తింటున్నారని ప్రశ్నించారు. శ్రీవారి భక్తులు ఈ అంశంపై వెంటనే టీటీడీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.. ఈ తతంగాన్ని వీడియో తీశారు. అయితే శ్రీవారి భక్తులని కూడా టీటీడీ సిబ్బంది బెదిరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వీడియోలో భక్తులు ప్రశ్నించిన సమయంలో ఊరి నుంచి తెచ్చారంటూ సిబ్బంది సమాధానం ఇచ్చారు. ఎవరు తెచ్చినా ఇలా తినడం తప్పు కదా అంటూ ప్రశ్నించారు.

'తిరుమలలో మరోసారి మహాపచారం. పరమ పవిత్రమైన శ్రీవారి పాదాల చెంత.. మెట్ల మార్గంలో మాంసాహార భోజనం తింటున్న టీటీడీ సిబ్బంది. ఏంటి ఈ అపచార పనులు అని ప్రశ్నించిన శ్రీవారి భక్తులని బెదిరించిన టీటీడీ సిబ్బంది. టీటీడీ విజిలెన్స్ విభాగం నిద్రపోతోందా? ఇదేనా దేవాలయాల్ని ప్రక్షాళన చేయడమంటే ఇదేనా.. టీటీడీ విజిలెన్స్ విభాగం నిద్రపోతోందా? ఇదేనా దేవాలయాల్ని ప్రక్షాళన చేయడమంటే' అంటూ వైఎస్సార్‌సీపీ కూడా వీడియోను ట్వీట్ చేసింది. మాంసాహారం తిన్న పారిశుద్ధ్య కార్మికులపై టీటీడీ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా తిరుమలలో మాంసాహారం బయటపడిన సందర్భాలు ఉన్నాయి. తాజాగా మరో ఘటన జరగడం సంచలనంగా మారింది. ఈ అంశంపై టీటీడీ స్పందించింది.. 'టీటీడీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది రామస్వామి , సరసమ్మలు ఆదివారం రోజు అలిపిరి దగ్గర మాంసాహారం తినినట్లు మా దృష్టికి వచ్చింది. అందుకే రామస్వామి , సరసమ్మ అనే ఇద్దరు సిబ్బందిపై తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాము. అలాగే సదరు ఇద్దరిని ఉద్యోగాల నుంచి తొలగించాము' అని తెలిపారు

'నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నవంబరు 11వ తేది మంళవారం నాడు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చాన, శుద్ధి నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతిస్తారు. బ్రహ్మోత్సవాల కారణంగా నవంబరు 11న, నవంబరు 17 నుంచి 25వ తేదీ వరకు అన్ని ఆర్జిత సేవలను రద్దు చేశారు' అని టీటీడీ తెలిపింది.

# కొబ్బరి తోటల్లో నీటి రహస్యం..

## స్మార్ట్ పారుదలతో పంటలు పండించే మంత్రం!



**నమస్తే హైదరాబాద్ :** కొబ్బరి తోటల్లో స్థిరమైన పంటలు పొందాలంటే, నేల తేమను ఎల్లప్పుడూ కాపాడటం అతి ముఖ్యం. భూమి యొక్క స్వభావం, వాతావరణ పరిస్థితులు మరియు స్థానిక వర్షాలను బట్టి నీటిని ఖచ్చితంగా అందించాలి. ఇలా చేస్తే మాత్రమే చెట్లు ఆరోగ్యంగా పెరిగి, ఫలాలు మృదువుగా, ఎక్కువగా లభిస్తాయి. ఫలితంగా, రైతులు తమ ప్రయత్నాలకు మెరుగైన ఆదాయాన్ని పొందగలరు. అందుకే, నీటిపారుదల విధానాలు తెలివిగా ఎంచుకోవడం కీలకం.డెల్టా ప్రాంతాల్లో, ఎక్కువగా చానల్స్ ద్వారా నీటిని తోటల్లో పారించే పద్ధతి ప్రచలితంగా ఉంది. ఈ విధానం సులభంగా అమలు చేయవచ్చు మరియు పెద్ద ప్రదేశాలకు తగినది. వర్షాకాలంలో లభించే సబ్బుల నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి ఇది సహాయపడుతుంది. అయితే, ఈ పద్ధతి పాతదైనప్పటికీ, ఆధునిక అవసరాలకు పూర్తిగా సరిపోకపోవచ్చు. రైతులు దీన్ని ఎంచుకోవడానికి ప్రధాన కారణం, స్థానిక సౌకర్యాలు మరియు ఖర్చు తక్కువగా ఉండటం.అయితే, చానల్స్ పద్ధతిలో సేద్యపు నీరు ఎక్కువగా వృథా అవుతుంది, ఇది ఒక పెద్ద సమస్య. నేలలోకి లోతుగా చొచ్చుకుని వెళ్లే నీరు ఉపయోగకరంగా ఉండకపోవడంతో పాటు, తెగుళ్లు మరియు ఇతర వ్యాధులు త్వరగా వ్యాపించే అవకాశం ఉంది. ఇలాంటి వృథా వల్ల రైతుల ఖర్చులు పెరిగి, పంటల ఆరోగ్యం ప్రభావితమవుతుంది. మరోవైపు, జలవనరులను లోపలికి తీసుకురావడం వల్ల చెట్ల మూలాలు బలహీనపడే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి, ఈ పద్ధతి లోపాలను గుర్తించి మార్పు తీసుకురావాలి.చెట్ల చుట్టూ పళ్లెం చేసి ఏర్పాటు చేసే బేసిన్ పద్ధతి లేదా ఆధునిక డ్రిప్ ఇరిగేషన్ విధానం వాడటం ద్వారా నీటి వృథాను పూర్తిగా అరికట్టవచ్చు. బేసిన్ మెథడ్‌లో నీరు చెట్టు మూలాల వద్దే ఆగి, సమర్థవంతంగా శోషించబడుతుంది. డ్రిప్ సిస్టమ్‌లో కుంటీల ద్వారా టిప్-టు-టిప్ నీరు అందడం వల్ల 70-80% వరకు ఆదా జరుగుతుంది. ఇవి తెగుళ్ల వ్యాప్తిని కూడా నివారిస్తాయి మరియు పర్యావరణానికి స్నేహపూర్వకంగా ఉంటాయి. ఇలాంటి మార్పులతో కొబ్బరి రైతులు లాభాలను రెట్టింపు చేసుకోవచ్చు.

# ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు చేస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు

**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యాప్తంగా ఉన్న కోస్టల్ ప్రాంతంతో పాటు అనుమానాస్పద ప్రాంతాలలో బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ల సహకారంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న కోస్టల్ కారిడార్ ప్రాంతంలో ఒంగోల్ వన్ టౌన్ సిఐ వై నాగరాజు తనిఖీలు ముమ్మరం చేస్తున్న పోలీసు సిబ్బంది.

కొత్త వ్యక్తులు కనిపిస్తే... వేంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని చేపలు వేటకు వెళ్ళే మత్యకారులను ఆదేశించారు.

అదేవిధంగా కోస్టల్ ప్రాంతంలో వేటకు వెళ్ళినప్పుడు.. కొత్త ఎమైన బోట్లు కనిపిస్తే వేంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు.

దేశంలో అరాచక శక్తులు.. విధ్వంసం సృష్టించి దేశ ఐక్యతను దెబ్బతిసే విధంగా వ్యవహరిస్తున్నారని అలాంటి వారిని దేశం నుండి తరిమికొట్టాలని మత్యకారులకు పోలీసు సిబ్బందికి ఆదేశించారు.ప్రధాన దేవాలయాలు,భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ప్రత్యేక పర్యవేక్షణ.ఆర్టీసీ బస్టాండ్లు, బస్సులు, పార్సిల్ కార్యాలయాలు, షాపులతో సహా ప్రతి ప్రదేశంలో క్షుణ్ణంగా తనిఖీలు.రైల్వే స్టేషన్లు,ప్లాట్‌ఫారాలు, పరిసర ప్రాంతాలను బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు పరిశీలించాయి.జిల్లాలోకి వస్తున్న ప్రతి వాహనాన్ని నిశితంగా తనిఖీ చేశారు. షాపింగ్ కాంప్లెక్స్‌లు/మాల్స్, పార్కింగ్ ప్రదేశాలతో సహా రద్దీగా ఉండే ప్రాంతాలలో తనిఖీలు. అనుమానాస్పద



వ్యక్తులు మరియు వాహనాల కదలికపై నిఘా.ఈ తనిఖీల్లో బాంబుస్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పాటు ఏఆర్ (%ూతీఎవస =వంవతీజవ%) సిబ్బంది మరియు సివిల్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు.అనుమానస్పద వాహనాలు, వదిలివేయబడిన వాహనాలను మరియు అనుమానస్పద వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టంగా తనిఖీలు చేస్తున్నారు. ప్రజలు ఏవైనా అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు గమనించినప్పుడు తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాగే భయపడకుండా పోలీసులు చేపడుతున్న భద్రతా చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ , విజ్ఞప్తి చేశారు...

# వైద్య విద్యను ప్రైవేటీపరం చేయడం దుర్మార్గం

**బుర్రా. మధుసూదన్ యాదవ్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్**




**నమస్తే హైదరాబాద్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా పట్టణంలో వైసిపి ఇన్చార్జిబుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు బుధవారం కధం తొక్కారు.ఈరోజు స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా బయలుదేరి సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకొని అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య రంగాన్ని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీస్తుందని ప్రభుత్వ వైద్య రంగాన్ని ప్రైవేటు పరం చేసి వ్యాపారమయం చేస్తుందని తీవ్రంగా ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీ ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించిందని దానిలో భాగంగా నియోజకవర్గంలో సంతకాలను సేకరిస్తూ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.అందులో భాగంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్య భద్రత లేకుండా చేస్తుందని,దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని అటకెక్కించింది, మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ తన బినామీలకు వైద్య విద్యను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. వైయస్ జగన్మోహన్రెడ్డి అందరకు వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజ్లను కూటమి ప్రభుత్వం తెగనమ్ముతుందని విమర్శించారు.దీన్ని వ్యతిరేకిస్తూ ప్రజల నుంచి సంపూర్ణ మద్దతును కూడగట్టి ప్రజారోగ్య వ్యవస్థను కాపాడుకుంటామని తెలిపారు. విద్య,వైద్యంపై జగన్మోహన్ రెడ్డి పేద వర్గాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త మెడికల్ కాలేజీలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కూటమి ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకతను గవర్నర్ కు తెలియజేయనున్నామని, ప్రైవేటీకరణ ఆగే వరకు ఈ సంతకాల ఉద్యమతో పాటు వివిధ విధాలుగా ప్రజా నిరసనను తెలియజేస్తూనే ఉంటామని అన్నారు. నియోజకవర్గంలో అవినీతి ఎమ్మెల్యే ఆఫీసు నుండి ప్రారంభమైందని ఇసుక మట్టి కల్తీ మద్యం పేకాట శిబిరాల్లో కమీషన్లు దండుకుంటున్నారని పేదల నోటికాడి చౌక బియ్యాన్ని బహిరంగంగా అమ్ముకుంటున్నారని విమర్శించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ర్యాలీని ప్రారంభించారు. దళిత బడుగు బలహీన వర్గాల నాయకుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్,ఉలవపాడు మండల కన్వీనర్ నన్నం పోతురాజు, వలేటి వారిపాలెం మండల కన్వీనర్ అనుమోలు లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వర్ రెడ్డి ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు,జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్తూరు హరికోటేశ్వరరావు, జిల్లా లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ జిల్లా లీకల్ సెల్ ఎం ప్రసాద్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ షేక్. సుల్తాన్, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు ఎస్ పవన్ కుమార్, లీగల్ నాయకులు సుబ్బరామయ్య, జిల్లా సెక్రెటరీ పాశం కొండయ్య, చీమల వెంకటరాజా, ఐ టీ వింగ్ అధ్యక్షులు పాలవల్లి అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచెర్ల ధనకోటి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు దగ్గుమాటి కోటయ్య ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గేరా మనోహర్, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యరమాల నాగభూషణం,నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు ఉచ్చులూరి రవీంద్ర, , మున్సిపల్ వింగ్ అధ్యక్షులు నగల నారయ్య, పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి, కూరపాటి వెంకటరామిరెడ్డి, బద్దిపూడి జయరావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు, మైనారిటీ అధ్యక్షులు షేక్ రహీం, సోషల్ మీడియా జిల్లా వైస్ ప్రెసిడెంట్ దొడ్డంరెడ్డి మదన్మోహన్ రెడ్డి, పులిచర్ల పవన్ కుమార్ రెడ్డి, వికలాంగుల విభాగం నియోజకవర్గ అధ్యక్షులు బద్దిపూడి ప్రభాకర్ రావు, వికలాంగుల జిల్లా సెక్రెటరీ మల్లీబోయిన శివకృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు జంగిలి సుబ్బారావు, దత్తాత్రేయ, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, రామాంజ నేయులు, కొల్లిపర శ్రీనివాసులు, గుర్రం రఫీ, నాగూర్ బాబు, షేక్ సుల్తాన్, సయ్యద్ జిలాని, నవాజ్ షరీఫ్, దేవరకొండ ఆదిలక్ష్మి, కొత్తగొర్ల వసంత లక్ష్మి, ధరణి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నియంత్రణ-ప్రతి పౌరుని బాధ్యత.. షేక్ కాజా నాయబ్ రసూల్ (జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు)






**నమస్తే హైదరాబాద్ :** ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి పౌరుని బాధ్యత అని జన విజ్ఞాన మండల అధ్యక్షుడు రిటైర్డ్ హెడ్మాస్టర్ షేక్ కాదు నాయబ్ రసూల్ అన్నారు. ముందుగా విద్యార్థుల చేత ప్లాస్టిక్ నియంత్ర అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పద్మావతి గెస్ట్ హౌస్ లో "ప్లాస్టిక్ నియంత్రణ అవగాహన కార్యక్రమం" జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు, రిటైర్డ్ హెడ్మాస్టర్ షేక్ ఖాజా నాయబ్ రసూల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గాంధీ హాస్పిటల్ డా ఎం . శ్రీకాంత్ పాల్గొన్నారు. మరియు ఆత్మీయ అతిథులుగా క్లాత్ బ్యాగుల దాతలు మెడిక్యూర్ హాస్పిటల్ డా!! పోతురాజు శ్రీనాథ్ తండ్రి పోతురాజు వెంకటరత్నం,పామూరు 2 వ ఎంపీటీసీ, ప్రముఖ రియల్టర్ ఆకుపాటి వెంకటేష్, మరియు ప్రత్యేక అతిథులుగా జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష, రాష్ట్ర నాయకులు కొల్లా మధు, కొండమ్మ, జిల్లా అధ్యక్షులు సి. హెచ్ చిన్నాజి, జిల్లా ప్రధాన కార్యదర్శి డా కె టి సి పాపారాయుడు, పామూరు మండల నాయకులు గద్దె సుధాకర్ , యస్.వి ప్రసాద్, ఆవుల మురళి, సిద్దయ్య, మౌలాలి, స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు డా షేక్ నాయబ్ రసూల్, మానవతా సంస్థ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, పర్యావరణ కార్యకర్తలు మరియు సామాజిక సేవకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేదిక ప్రతినిధులు ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి కలిగే తీవ్ర హానిని వివరించారు. ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, గాలి కాలుష్యం పెరిగి, జంతువులు మరియు మనుషుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ బాటిల్లు వాడకాన్ని తగ్గించి, కాగితం, జూట్, వస్త్ర సంచులు వాడటానికి అలవాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, మహిళా సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు "ప్లాస్టిక్ రహిత పామూరు %-% పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు.

# మేడికొండూరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్





**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్లు పంపిణీలో భాగంగా మేడికొండూరు మండలం మంగళగిరిపాడు గ్రామంలో జండాచెట్టు దగ్గరలోని లబ్ధిదారులతో తాడికొండ నియోజకవర్గ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధికారులు, టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పీపీపీలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం

### ఉనికి కోసం జగన్ అండ్ బ్యాచ్ డ్రామాలు - కొమ్మాలపాటి

### ఆనాడు మెడికల్ కాలేజీలను జగన్ ఎందుకు నిర్మించలేకపోయాడు..?
### కల్తీకి కేరాఫ్ అడ్రాస్ తాడేపల్లి ప్యాలెస్
### అభివృద్ధి ప్రధాత చంద్రబాబు అభివృద్ధి నిరోధకుడు జగన్ - కొమ్మాలపాటి శ్రీధర్



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ విలేకరుల సమావేశం నిర్వహించారు...

ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ... మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఉనికి కోసం వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని, ఎట్టి పరిస్థితుల్లోనైనా పీపీపీ మోడల్ లో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు నిర్మించి తీరుతుందనీ స్పష్టం చేశారు. కల్తీ మద్యం తయారీలో అన్ని వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయని, కల్తీ నెయ్యి ఘటనలో అన్ని కళ్లూ ఆ ప్యాలెస్ వైపే చూస్తున్నాయని, కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ ప్యాలెస్ అని కొమ్మాలపాటి తీవ్రంగా విరుచుకుపడ్డారు.

17 మెడికల్ కాలేజీల నిర్మాణమంటూ అట్టహాసంగా భూమి పూజ చేసిన జగన్ వాటిని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. 2014-19లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి గాలికొదిలేశాడన్నారు. రాజధాని అమరావతిని, పోలవరాన్ని, బీసీ గురుకులాలను, టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పట్టించుకోలేదన్నారు. బీసీ గురుకులాలు, టిడ్కో ఇళ్లు చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే 70, 80 శాతం పూర్తయ్యాయని, నిధులున్నా ఆ నిర్మాణాలను పూర్తిచేయకుండా జగన్ అభివృద్ధిని అడ్డుకున్నాడని విమర్శించారు. చంద్రబాబుకు పేరు వస్తుందపే ఆ నిర్మాణాలను అర్ధాంతరం విడిచిపెట్టేశాడన్నారు. అభివృద్ధి నిరోధకుడు జగన్ అని కొమ్మాలపాటి ఘాటుగా విమర్శించారు.

జగన్ ఎందుకు పూర్తి చేయలేదు..? ప్రచార ఆర్భాటం కోసం 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామంటూ ఓ బూటకపు భూమి పూజ చేశాడని జగన్ పై కొమ్మాలపాటి మండిపడ్డారు. పీపీపీ మోడల్ అయితేనే మెడికల్ కాలేజీలు పూర్తవుతాయన్న విషయం జగన్ కు తెలుసన్నారు, కాని, రాజకీయ ఉనికి కోసం మెడికల్ కాలేజీలపై కోటి సంతకాల సేకరణ అంటూ డ్రామా మొదలెట్టాడన్నారు. మెడికల్ కాలేజీలకు భూమి పూజ చేసిన వ్యక్తి, వాటి నిర్మాణాలను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.

కల్తీ మద్యం తయారీలో అన్ని వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయని, కల్తీ నెయ్యి ఘటనలో అన్ని కళ్లూ ఆ ప్యాలెస్ వైపే చూస్తున్నాయని, కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ ప్యాలెస్ అని విమర్శించారు.

# రబీ సీజన్‌లో వేరుశనగ సాగు.. దిగుబడి పెంచే సూపర్ టిప్స్!



**నమస్తే హైదరాబాద్ :** రబీ సీజన్‌లో వేరుశనగ సాగు చేయడానికి నీటి అందుబాటును బట్టి సరైన సమయాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. నవంబర్ నుంచి డిసెంబర్ 15 వరకు విత్తనాలు వేయడం ద్వారా మంచి పంటను పొందవచ్చు, ఎందుకంటే ఈ కాలంలో వాతావరణం అనుకూలంగా ఉంటుంది. కోస్తా ప్రాంతాల్లో రైతులు ఈ విధానాన్ని అనుసరించి విజయవంతమవుతున్నారు. ఇలా సకాలంలో విత్తడం వల్ల మొక్కలు ఆరోగ్యంగా పెరిగి, రోగాలు తక్కువగా సోకుతాయి.కోస్తా జిల్లాల్లో రైతులు ప్రధానంగా %ఙజ+ూ% 1694 అనే విశిష్ట రకాన్ని ఎంచుకుంటున్నారు, ఎందుకంటే ఇది అధిక దిగుబడిని ఇస్తుంది. ఈ రకం పంట కాలం 100 నుంచి 105 రోజులు మాత్రమే, కాబట్టి త్వరగా పండి మార్కెట్‌కు సిద్ధమవుతుంది. హెక్టారుకు సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది, మరియు దీనిలో నూనె శాతం 49% వరకు ఉండటం వల్ల పారిశ్రామిక వినియోగానికి అనువుగా ఉంటుంది. ఈ రకం సాగు చేయడం వల్ల రైతులు ఆర్థికంగా లాభపడుతున్నారు. 1694తో పాటు, కదిరి-6 మరియు కదిరి-7 వంటి రకాలు కూడా అద్భుతమైన దిగుబడిని అందిస్తాయి, ఇవి మట్టి మరియు వాతావరణానికి అనుగుణంగా పని చేస్తాయి. ధీరజ్, ధరణి వంటి రకాలు రోగ నిరోధకతను కలిగి ఉండటం వల్ల రైతులకు తక్కువ ఖర్చుతో మంచి ఫలితాలు వస్తాయి. గ్రీష్మ మరియు నిత్యహరిత రకాలు కూడా అధిక ఉత్పత్తిని ఇస్తాయి, ముఖ్యంగా ఇవి వివిధ నేలల్లో సులభంగా పెరుగుతాయి. ఈ రకాలను ప్రయత్నించడం ద్వారా రైతులు తమ సాగును వైవిధ్యపరచవచ్చు.వేరుశనగ సాగులో ప్రతిసారి ఒకే రకాన్ని వాడకుండా మార్చి మార్చి నాటడం వల్ల మరిన్ని ప్రయోజనాలు ఉంటాయి, ఎందుకంటే ఇది నేల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వివిధ రకాలను మార్చి సాగు చేయడం ద్వారా రోగాలు మరియు కీటకాల నియంత్రణ సులభమవుతుంది. మార్చి నాటితే మంచి దిగుబడి పొందవచ్చు, ఎందుకంటే ఇది పంటలో వైవిధ్యాన్ని తెచ్చి మొత్తం ఉత్పత్తిని పెంచుతుంది. ఈ విధానాన్ని అనుసరించడం వల్ల రైతులు దీర్ఘకాలికంగా లాభాలు చూడవచ్చు.

# అచ్చంపేటలో మారుమోగిన శంకరరావు నామస్మరణ






**నమస్తే హైదరాబాద్ :** వర్ధిల్లాలి శంకర్రావు అంటూ కార్యకర్తలు శంకర్రావు నామస్మరణతో అచ్చంపేట గ్రామాన్ని మారుమోగించారు పేద విద్యార్థుల డాక్టర్ కలని చేరిపేసే కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రెవేటికరణను తక్షణమే ఉపఈ సంహరించు కోవాలి అని పెదకూరపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు బుధవారం అన్నారు . పేదలకి ఉచిత వైద్యాన్ని దూరం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రవేటికరణ నిర్ణయాన్ని తక్షణమే ఉప సంహారించుకోవాలని పెదకూరపాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల ప్రెవేటికరణకు వ్యతిరేకంగా పెదకూరపాడు నియోజకవర్గం అచ్చంపేటలో నిర్వహించిన వై యస్ ఆర్ సీపీ ప్రజా ఉ ద్యమ ర్యాలీ లో పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నియోజకవర్గం పరిశీలకులు ఏనుమల మురళీధర్ రెడ్డి , పెదకూరపాడు నియోజకవర్గం వై యస్ ఆర్ సీపీ సీనియర్ నాయకులు పక్కాల సూరిబాబు తో పాటు పెదకూరపాడు నియోజకవర్గం లోని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజా సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రెవేటికరణను ఉప సంహారించుకోవాలని కోరుతూ అచ్చంపేటలో నాయకులు, కార్యకర్తల, అభిమానులతో, భారీ ర్యాలీగా ఎమ్మార్వో ఆఫీస్ కి రావడం జరిగిందన్నారు. వినతిపత్రం ఇవ్వడానికి ఎమ్మార్వో ఆఫీస్ లో ఒక్క అధికారి కూడా లేకపోవడం చాలా దౌర్భాగ్యం అని ధ్వజమేత్తారు. ఎన్నో కొత్త సంక్షేమ పథకాలతో రాష్ట్రం లో ఒక మార్పు తీసుకువచ్చింది ఒక్క జగన్మోహన్ రెడ్డి గారే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మెడికల్ కాలేజీల ప్రెవేటికరణ ను రద్దు చేసుకోవాలని హెచ్చరించారు. లేకుంటే వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.

# 2029 నాటికి ప్రతి పేదవాడికీ సొంత ఇల్లు




**నమస్తే హైదరాబాద్** తమది పేదల ప్రభుత్వం అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇల్లు లేని పేదలను గుర్తించే ప్రక్రియ డిసెంబర్ 1వ తేదీ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 2029 నాటికి ప్రతి కుటుంబానికి సొంతిల్లు ఉండాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అంతేకాకుండా పునరుత్పాదక విద్యుత్ కోసం ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని వెల్లడించారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి.. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి.. ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇల్లు అంటే నాలుగు గోడలు కాదన్న ముఖ్యమంత్రి.. భవిష్యత్తుకు భద్రత అని అభివర్ణించారు. పేదలకు తొలిసారి పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్ అని అన్నారు. కూడు, గూడు, దుస్తులు.. అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ పుట్టిందని తెలిపారు. మిగతా ఇళ్ల పనులు కూడా పూర్తి చేసి.. ఉగాది నాటికి 5.9 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం (నవంబర్ 11) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపిన సీఎం.. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదేనన్నారు.

నా జీవితాశయం ఇదే..

ఇప్పటికే రాష్ట్రానికి పెట్టుబడులు తరలివస్తున్నాయన్న ముఖ్యమంత్రి.. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పిల్లలు ఎక్కడ చదువుకుంటే అక్కడే ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. వర్క్ఫ్రం హోమ్ ద్వారా ఇంటి నుంచే పనిచేసుకోవచ్చని తెలిపారు. అలా ఎక్కడి వాళ్లు అక్కడే పనిచేసుకునేలా పరిస్థితులు కల్పిస్తామన్నారు. అంతేకాకుండా శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తిచేసే బాధ్యత తనదేనన్నారు. చెరువులకు పునర్వైభవం తెచ్చి.. భూగర్భ జలాలు పెంచడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. కాగా, తన జీవితాశం నదులను అనుసంధానించడమేనన్నారు సీఎం. ఈ మహత్తర ఘట్టం పూర్తైతే.. రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి నీళ్లు అందుతాయని చెప్పారు. అయితే తాను ఎప్పుడూ తాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై విమర్శలు గుప్పించారు సీఎం చంద్రబాబు. జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో ఏపీ ఆర్థికంగా దివాళా తీసిందని.. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి అప్పులు తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారన్న సీఎం.. నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు.

# పీపీపీ ద్వారా పేద విద్యార్థులకు నష్టం జరగదు: మంత్రి సత్యకుమార్



**నమస్తే హైదరాబాద్** పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణంపై వైసీపీ చేస్తున్న ఆందోళనపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ వైద్య కళాశాలల్లో వార్షిక ఫీజులు విపరీతంగా పెంచారని, ప్రజలు ఓడించినా జగన్ తీరు మారలేదని విమర్శించారు. ఈ విధానం వల్ల పేద విద్యార్థులకు మేలు జరుగుతుందని, కన్వీనర్ కోటా కింద ప్రతి కళాశాలలో 11 సీట్లు చొప్పున 110 సీట్లు అదనంగా అందుబాటులోకి వస్తాయని, మొత్తం 220 సీట్లు మన విద్యార్థులకు ఏటా అదనంగా లభిస్తాయని తెలిపారు



# 14న విశాఖకు ఉప రాష్ట్రపతి రాక

**నమస్తే హైదరాబాద్** ఈ నెల 14వ తేదీన ఉప రాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ విశాఖ రానున్నారు. ఉదయం 8. 30 గంటలకు వాయు మార్గం ద్వారా విశాఖ చేరుకున్న తరువాత, ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌కు వెళతారు. అక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి అల్పాహార విందులో పాల్గొంటారు. అనంతరం, ఉదయం 8. 55 గంటలకు ప్రారంభమయ్యే 30వ సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన పాల్గొంటారు. అదే రోజు ఉదయం 11. 15 గంటలకు ఐఎన్ఎస్ డేగ నుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు.

# టైరు పగిలి సీత ఫలాల లోడ్ తో వెళ్తున్న వాహనం బోల్తా..!

## క్షేమం గా బైటపడ్డ డ్రైవర్..!



**నమస్తే హైదరాబాద్ :** అహమ్మద్ నగర్ నుండి సీత ఫలం లోడు తో గుంటూరు వెళ్తున్న మినీ ఐచర్ ఏపీ 39 వి ఏ 4744 గల వాహనం ప్రమాద సతువు టైర్ పగిలింది.దింతో బుధవారం నాడు సాయంత్రం సుమారు 6గంటల సమయంలో సత్తెనపల్లి - మెడికొండూర్ రహదారి లో గల 14వ మైలు అడరోడ్డు వద్ద బోల్తా పడింది.అదృష్టస్యాతువ్వ ఎవ్వరికి ఏమి అవ్వకపోవటం తో ఊపిరి పీల్చుకున్నారూ.కానీ వాహనం భారీగా డామేజ్ అయినట్టు అంచనా వేశారు వాహన దారులు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేసి సీతఫలాల లోడు ను మరో వాహనంలోకి తరలించారు.

## పల్నాటి వీరారాధన ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్



**నమస్తే హైదరాబాద్ :** ఈ నెల 19 నుంచి 23 వరకు జరగబోయే పల్నాటి వీరారాధన ఉత్సవాల ఏర్పాట్లను సిద్ధం చేయాలని కారంపూడి తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. కారంపూడి పట్టణంలోని వీరుల ప్రాంగణమును బుధవారం తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ వీరుల గుడి పీఠాధిపతి విజయ్ తో కలసి అయన పరిశీలించారు. వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుండి పల్నాటి వీరారాధన ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. పక్కన నాగులేరు వాగును కూడా పరిశుభ్రం చేసే బాధ్యతలు కూడా త్వరలో చేపడతామని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు కూడా వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఐదురోజుల పాటు జరగబోయే ఉత్సవాలను ఎంత ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## ఎన్నారై భాస్కరరెడ్డికి మధ్యంతర బెయిల్..



విజయవాడ, నవంబర్ 12: విదేశాల్లో ఉండి.. సోషల్ మీడియా వేదికగా టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన మహిళలను లక్ష్యంగా చేసుకుని పోస్టులు పెట్టిన వైసీపీ సానుభూతిపరుడు, ఎన్నారై భాస్కరరెడ్డికి బుధవారం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. నవంబర్ 13వ తేదీన భాస్కరరెడ్డి తండ్రి పెద్ద కర్మ కార్యక్రమం. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు తనకు అనుమతి ఇవ్వాలంటూ కోర్టును భాస్కరరెడ్డి ఆశ్రయించారు.
దీంతో భాస్కరరెడ్డికి సెకండ్ అడిషనల్ చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఇక భాస్కరరెడ్డి సోదరుడు ఓబుల్ రెడ్డికి సైతం కోర్టు నాలుగు రోజులు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. గతంలో వైసీపీ నేతల అండతో టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌తోపాటు టీడీపీ, జనసేన మహిళలపై నీచంగా పోస్టులు పెట్టినందుకు భాస్కర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు.ఇంతకీ ఏం జరిగిందంటే..?
కృష్ణా జిల్లా పెనమలూరుకు మండలం చోడవరం గ్రామానికి చెందిన మాలపాటి భాస్కరరెడ్డి లండన్‌లో ఉంటూ మూడేళ్లుగా సోషల్ మీడియాలో అత్యంత నీచంగా పోస్టులు పెడుతున్నాడు. వాటిలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, వారి కుటుంబసభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు. దీంతో సాయికుమార్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
అయితే పదేళ్ల కిందట భాస్కరరెడ్డి చదువు కోసం లండన్‌కు వెళ్లి.. అక్కడే స్థిరపడ్డాడు. ఇటీవల తండ్రి మరణించాడు. దీంతో లండన్ నుంచి సొంతూరికి వచ్చాడు. అతడిని గుర్తించిన టీడీపీ కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ క్రమంలో అనారోగ్యంతో భాస్కరరెడ్డి.. విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం వెళ్లాడు. పోలీసులు అతడికి అరెస్ట్ చేశారు. ఈ సమయంలో పోలీసులపై భాస్కరరెడ్డి సోదరుడు ఓబుల్ రెడ్డి దాడి చేశాడు. దీంతో అతడిపై సైతం పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిని కోర్టులో హాజరుపర్చగా.. రిమాండ్ విధించింది. దీంతో భాస్కరరెడ్డిని నెల్లూరు జైలుకు.. ఓబుల్ రెడ్డిని అవనిగడ్డ జైలుకు పోలీసులు తరలించారు.

# అనపర్తిలో వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమ ర్యాలీ

**నమస్తే హైదరాబాద్ :** అనపర్తి నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం ఘనంగా జరిగింది.
ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీకి ప్రజలు భారీగా తరలివచ్చారు.
అనపర్తి వైయస్ఆర్‌సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ “మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చెయ్యాలి!” అంటూ నినాదాలతో మార్మోగింది.
గత 18 నెలల్లో రూ.2.5 లక్షల కోట్ల అప్పులు చేసిన కూటమి ప్రభుత్వం, ప్రజలకు ఉపయోగకరమైన ప్రభుత్వ వైద్య కళాశాలల అభివృద్ధికి 5 వేల కోట్లు కూడా కేటాయించలేకపోవడం దారుణమని ర్యాలీలో పాల్గొన్న ప్రజలు విమర్శించారు.
అక్టోబర్ 10 నుంచి ఊరూరా రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తూ, చంద్రబాబు సర్కార్ వైఫల్యాలను ప్రజలకు వైయస్ఆర్‌సీపీ శ్రేణులు వివరిస్తున్నారు.
కోటి సంతకాల సేకరణ ఉద్యమానికి వస్తున్న అపూర్వ ప్రజా స్పందన చూసి బాబు సర్కారులో వణుకు మొదలైందని వైయస్ఆర్‌సీపీ శ్రేణులు పేర్కొన్నారు.



అనపర్తి నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమానికి విశేష మద్దతు తెలుపుతున్నారు.

# రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఖో ఖో పోటీలకు ఒప్పిచర్ల హై స్కూల్ విద్యార్థులు ఎంపిక



**నమస్తే హైదరాబాద్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత శనివారం వినుకొండ లోని లయోలా హైస్కూల్ లో ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ 14 మరియు 17 బాల బాలికల విభాగంలో ఖో ఖో జిల్లా జట్ల ఎంపికలు జరిగాయి. ఇందులో భాగంగా కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్ 14 బాలికల విభాగంలో 8వ తరగతి చదువుచున్న ముద్దం రాధిక మరియు అండర్ 17 బాలికల విభాగంలో 9వ తరగతి చదువుచున్న పాశం శివమణి 8వ తరగతి చదువుచున్న పొన్నుపుల కళ్యాణి, బాలుర విభాగంలో 8వ తరగతి చదువుచున్న వీరదాసు మనోహర్ లు ఉమ్మడి గుంటూరు జిల్లా ఖో ఖో జిల్లాజట్ల కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియం శౌరిబాబు తెలిపారు. వీరు ఈ నెల 21 నుండి 23 వరకు అండర్ 14 విభాగం వారు అనకాపల్లి లోను అండర్ 17 విభాగంలో బాలురు కాకినాడ లోను బాలికలు విజయనగరం జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి అంతర జిల్లాల స్కూల్ గేమ్స్ ఖో ఖో పోటీల్లో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న రత్తయ్య తెలియజేశారు. మంగళవారం పాఠశాలలో క్రీడాకారులకు జరిగిన అభినందన సభలో ఉపాధ్యాయులు వాల్యా నాయక్, హనుమంతురావు, నిర్మలా, కిరణ్ కుమారి, బలరాం కృష్ణమూర్తి, అబ్దుల్ రఫి, సీతా మహాలక్ష్మి, నాసర్ భీ, యశోధ దేవి, పెద్దబ్బాయి, రెడ్ అంకయ్య, అపర్ణ, అనుపమ, సంధ్యా రాణి లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని క్రీడాకారుకలు అభినందనలు తెలియజేశారు.

# క్యాన్సర్ పై అవగాహన పాల్గొన్న అమరావతి ఆర్ఎంపీలు, పీఎంపీలు





**నమస్తే హైదరాబాద్ :** అమరావతి మండలంలోని టూరిస్ట్ గెస్ట్ హౌస్ లో బుధవారం గుంటూరు కిమ్స్ చక్ర క్యాన్సర్ సెంటర్ వారిచే అమరావతి మండలంలోని ఆర్ఎంపి, పీఎంపీలకు క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా డాక్టర్ రామ్ కందుల మాట్లాడుతూ అందరూ క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలని, జంక్ ఫుడ్స్ వాడకూడదు అని, బయట ఫుడ్ తినవద్దని, ఇంట్లో తయారుచేసిన ఫుడ్ మాత్రమే తినాలని, టొబాకో వాడరాదని , పొగ త్రాగారాదని, మద్యం సేవించవద్దని, 40 సంవత్సరాలు దాటిన మగవాళ్ళు ఆడవాళ్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ సూచించారు . ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ మహతి , డాక్టర్ శ్రీ పణీ, డాక్టర్ యశ్వంత్, మొదలగు డాక్టర్స్ పాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ శేష సాయి, డాక్టర్ బాబు, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ నరసింహారావు, డాక్టర్ ప్రసూన, డాక్టర్ సత్తార్, పాల్గొన్నారు . అమరావతి గ్రామా నాయకులు దుర్గ ప్రసాద్ , తారక్ , జ్వాలా, అనిల్ శ్రీనివాస్ రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు . ఇటీవల కొన్ని వార్తాపత్రికల్లో పిఎంపీల, ఆర్ఎంపీల పనితీరు బాగాలేదు అనే వచ్చిన వార్తపై ఆర్ఎంపి, పిఎంపీలు ఆవేదన వ్యక్తం చేశారు . ఏదైనా తెలుసుకుని రాయాలని వారు అన్నారు .

# రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికైన బ్రహ్మనాయుడు స్కూల్ విద్యార్థులు



**నమస్తే హైదరాబాద్ :** ఈనెల 8వ తారీకున ఎస్ జి ఎఫ్ గేమ్స్ అండర్-14 మరియు అండర్-17 బాల బాలికలకు ఉమ్మడి జిల్లా స్థాయి ఖో-ఖో ఎంపికలు లయోలా హై స్కూల్, వినుకొండ నందు జరిగినవని, అండర్-17 బాలుర విభాగంలో ఎ.శ్రీను 10వ తరగతి, వై.అరుణ్ 8వ తరగతి. బాలికల విభాగంలో వై.హర్షిత 9వ తరగతి. అండర్-14 విభాగంలో డి.అఖిల్ 9వ తరగతి, కె.దత్తు 8వ తరగతి, బి.జాన్ జీవన్ 9వ తరగతి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.శివ శేషిరెడ్డి తెలిపారు. అండర్-17 విభాగం వారు ఈనెల 22 నుండి 24 వ తేదీ వరకు డి యస్ ఏ కాకినాడ, నందు రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలలో, అండఅండర్-14 విభాగం వారు ఈనెల 21 నుండి 23 తేదీ వరకు జడ్పీహెచ్ఎస్ లంకల పాలెం, అనకాపల్లి జిల్లా నందు రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున పాల్గొంటారని పాఠశాల పిడి స్వర్ణ రాజు తెలిపారు. మన పాఠశాల నుంచి రాష్ట్రస్థాయికి 6రు విద్యార్థులు ఎంపికైనందుకు సంతోషంగా ఉందని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాల నాయక్ అభినందించారు. ఎంపిక కాబడిన ఆరుగురు విద్యార్థులను మరియు పాఠశాల పీడీ లైన బి.ఐ.స్వర్ణ రాజు, డి.అమల మరియు యన్.సుష్మిత లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు బోధ నేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

# సీఐ నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఎఎంసి చైర్మన్ యారవ, బి ఎన్ సి



**నమస్తే హైదరాబాద్ :** పామూరు మండల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మాకినేని శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు , పామూరు మండల అధ్యక్షులు బొల్లా నరసింహ రావు (బి ఎన్ సి) లు మర్యాదపూర్వం కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అంచురి వెంకటరెడ్డి, నీటి సంఘం చైర్మన్ పాలపర్తి రమణయ్య , మాజీ సర్పంచ్ సోమిశెట్టి నారాయణ , వార్డ్ నెంబర్ పిడుగు శ్రీనివాసులు , వాయునేని రాఘవ , నీటి సంఘాల , షేక్ చిన్న హజరత్ , మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## 'కాంత' సినిమా వివాదంపై దుల్కర్ సల్మాన్

కాంత సినిమా ప్రమోషన్లలో భాగంగా బుధవారం (నవంబర్ 12) విలేకరుల సమావేశం నిర్వహించారు. హీరో దుల్కర్ సల్మాన్, హీరయిన్ భాగ్యశ్రీ బోర్సే తో పాటు నిర్మాత రానా దగ్గుబాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంత సినిమా విశేషాల్ని పంచుకున్నారు. ముందుగా రానా దగ్గుబాటి మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఇది కంప్లీట్ గా ఫిక్షనల్ కథ. ఇప్పుడు స్టూడియోలో ఏదైనా జరిగితే ఇమ్మీడియట్ గా అందరికీ తెలిసిపోతుంది. కానీ ఇలాంటి కథలు చాలా జరిగాయి. చాలా తక్కువ మందికి తెలిసేవి. ఆ కాలం నుంచి ఇన్స్పిరేషన్ పొంది రాసిన కథ. ఇది ఒక ఇన్సిడెంట్ అని చెప్పలేం. డార్క్ సైడ్ ఆఫ్ గ్రేట్ పీపుల్ అని చెప్పొచ్చు. ఒక ఇద్దరు గొప్ప వ్యక్తులు వాళ్ళ ఆర్టిస్ట్ బ్రిలియన్స్ కోసం గొడవలు పడిన నేపథ్యం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇది ఎవరి తాత నాన్నల కథ కాదు(నవ్వుతూ). ఈరోజు మద్రాస్ లో సినిమా చూపించేస్తున్నాం. తర్వాత అన్ని క్లియర్ అయిపోతాయి. 50%౦% బ్యాక్ డ్రాప్ ని ఎంచుకోవడానికి కారణం ఉంది. ఆ కాలంలో లిటరేచర్, మ్యూజిక్ కి చాలా ఎక్కువ ప్రాముఖ్యత ఉండేది. ఈరోజు షార్ట్ కాంటెంట్ లో వున్నాం, ఏ మ్యూజిక్ ఏ సాహిత్యమైన ఓకే అన్ని సర్దుకుపోతున్నాం. కానీ ఆ కాలంలో అలా ఉండేది కాదు. పర్ఫెక్షన్ ఉండేది. ఆ టైంలో జరిగిన కథ అంటే తెలియని రొమాన్స్ వస్తుంది. సినిమా మాత్రమే టైం ని రీ క్రియేట్ చేయగలదు. మేము మద్రాస్ నుంచి ఇక్కడికి వచ్చేటప్పుడు ఇక్కడ ఎలాంటి స్టూడియోస్ లేవు. మద్రాస్ లో ఉండే స్టూడియో కల్చర్ గురించి మాట్లాడుతున్నప్పుడు చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. అలాంటి టైంని రీ క్రియేట్ చేయడం చాలా ఎక్సైటింగ్ థింగ్. డైరెక్టర్ సెల్వ ఈ కథని ఫస్ట్ నాకు చెప్పారు. చెప్పిన వెంటనే ఈ కథకు పర్ఫెక్ట్ దుల్కర్ అనుకున్నాం. తర్వాత ఆయన కలవడం జరిగింది. ఈ సినిమాకి సంబంధించిన ప్రతిదీ చాలా కేర్ఫుల్ గా డిజైన్ చేశాం. హ్యాండ్ పెయింటింగ్స్ వేసే వారిని వెతికిమరీ హ్యాండ్ పెయింటింగ్ పోస్టర్స్ ని డిజైన్ చేశాం. ' అని చెప్పుకొచ్చారు.ఇక దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ.. 'ఇది ఒక ఫిక్షనల్ స్టోరీ. నాకు కథ నచ్చింది. నేను ఇంకేది ఆలోచించలేదు. మీరు సినిమా చూసినప్పుడు కూడా దీన్ని ఒక మంచి కథగానే ఫీలవుతారు మహానటి సినిమాలో సినిమా ఉంటుంది. కానీ ఆ సినిమాకి ఒక రిఫరెన్స్ లేదు. ఈ క్యారెక్టర్ ఎలా చేస్తానని నేను డైరెక్టర్ గారు మాట్లాడుకునేవాళ్లం. ఒక మ్యాజిక్ అయితే జరిగింది. అది మీరు ట్రైలర్ లో చూశారు. రానా సముద్రఖని గారు భాగ్యశ్రీ అందరూ కూడా అద్భుతమైన పెర్ఫార్మర్స్. వీళ్ళ అందరితో కలిసి వర్క్ పనిచేస్తున్నప్పుడు ఒక మ్యాజిక్ క్రియేట్ అయింది. కాంత నా కెరియర్లో చాలా స్పెషల్ ఫిలిం. ఇలాంటి సినిమాలు జీవితంలో ఒకేసారి వస్తాయి. ఇలాంటి ఎక్స్పీరియన్స్ ని మళ్ళీ మళ్ళీ రీ క్రియేట్ చేయలేం. నేను రానా ఈ కథ విన్న వెంటనే కచ్చితంగా సినిమా చేయాలనుకున్నాం ప్రతి విషయంలో చాలా కేర్ తీసుకున్నాం. ఇందులో ప్రతి క్యారెక్టర్ కి ఒక ఎనర్జీ ఉంటుంది' అని చెప్పుకొచ్చారు.

మాకు చాలా స్పెషల్.. భాగ్యశ్రీని హీరోయిన్ గా తీసుకోవాలని ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు రానా స్పందిస్తూ.. 'అది డైరెక్టర్ సెల్వ ఛాయిస్. దాదాపు ఆరు నెలలు పాటు వెతికాడు. ఫైనల్ గా భాగ్యశ్రీని అనుకున్నాం. భాగ్యశ్రీని మొదటి చూసినప్పుడు చాలా మోడరన్ గా అనిపించింది. ఈ క్యారెక్టర్ కి ఎలా సూట్ అవుతుందో అనుకున్నాం. కానీ దుల్కర్ భాగ్యశ్రీ సీన్ చేసిన తర్వాత పర్ఫెక్ట్ అనిపించింది. భాగ్యశ్రీ ఈ కథకి యాప్ట్. ఇందులో తన పర్ఫార్మెన్స్ చాలా క్లాసిగా ఉంటుంది. ఈ సినిమా మొదలైన పది నిమిషాల తర్వాత మీరు ఆ ప్రపంచంలోకి వెళ్ళిపోతారు. ఇక ఈ సినిమా మాకు చాలా స్పెషల్. మేము సినిమాని జీవితాంతం ప్రేమించే వాళ్ళం.







## తెల్ల ఉల్లిని తేలికగా తీసుకోవద్దండోయ్..

తెల్ల ఉల్లిపాయ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దీనిలోని విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో జలుబు, ఫ్లూ వంటి అంటువ్యాధులకు వ్యతిరేకంగా పోరాడటంలో సహాయపడుతుంది. తెల్ల ఉల్లిపాయలలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతున్నవారికి మంచి సమస్య నుంచి మంచి ఉపశమనం కలిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. తెల్ల ఉల్లిపాయలలోని క్రోమియం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. తెల్ల ఉల్లిపాయల్లో ఉండే క్రోమియం, సల్ఫర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. డయాబెటిక్ లేదా ప్రీ-డయాబెటిక్ రోగులకు మితంగా వాడితే చాలా మంచిది.

తెల్ల ఉల్లిపాయలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ మంచి మూలం. తెల్ల ఉల్లిపాయలు యాంటీఆక్సిడెంట్లలో కూడా సమృద్ధిగా ఉన్నాయి. ఎన్నో పోషక విలువలు కలిగివున్న ఉల్లిపాయ విటమిన్లు %జ, దీ%6, ఫోలేట్, పొటాషియం మంచి మూలం. ఇందులోని గుణాలు కణాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడతాయి. ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, క్వెర్సెటిన్ వంటి మొక్కల సమ్మేళనాలను ఉల్లిపాయలో సమృద్ధిగా ఉంటాయి. తెల్ల ఉల్లిపాయలతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

తెల్ల ఉల్లిపాయలలోని క్వెర్సెటిన్ అనే ఫ్లేవనాయిడ్ రక్తపోటును తగ్గించడంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. తెల్ల ఉల్లిపాయలలోని యాంటీఆక్సిడెంట్లు కణాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడతాయి, ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టుకు చాలా మేలు చేస్తుంది తెల్ల ఉల్లిపాయ రసం, జుట్టు రాలడాన్ని తగ్గించడమే కాకుండా, చుండ్రు, జుట్టు అకాల నెరసిపోవడాన్ని నివారిస్తుంది. జుట్టును మెరిసేలా చేస్తుంది.




## బరువు తగ్గించే మ్యాజిక్!

మునగాకులో విటమిన్ సి, విటమిన్ ఎ, కాల్షియం, పొటాషియం, ఐరన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. చలికాలంలో ఈ సూప్ తీసుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. మునగాకులో ఉండే విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్లు చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని రక్షిస్తాయి.

ఎముకల బలం: ఇందులో ఉండే కాల్షియం, ఐరన్ ఎముకలను కీళ్లను బలోపేతం చేస్తాయి. చలికాలంలో వచ్చే కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి.

శోథ నిరోధక శక్తి : మునగాకులో శోథ నిరోధక లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది శరీరంలో దీర్ఘకాలిక మంటను తగ్గించి, అనేక వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

జీర్ణక్రియ మెరుగు: సూప్ లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.

చర్మ ఆరోగ్యం: చలికి చర్మం పొడిబారకుండా, తేమను నిలుపుకోవడానికి అవసరమైన విటమిన్లు ఖనిజాలు మునగాకులో పుష్కలంగా లభిస్తాయి.

బరువు తగ్గించడంలో మునగాకు సూప్ పాత్ర

బరువు తగ్గాలనుకునేవారికి మునగాకు సూప్ ఒక అద్భుతమైన డైట్ ఫుడ్

క్యాలరీలు తక్కువ: మునగాకు సూప్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఇది కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది కాబట్టి, ఇతర అధిక క్యాలరీల ఆహారాలు తినాలనే కోరిక తగ్గుతుంది.

జీవక్రియ పెంపు: ఈ సూప్ జీవక్రియ రేటును పెంచడానికి సహాయపడుతుంది. పెరిగిన మెటబాలిజం వలన శరీరంలో కొవ్వు త్వరగా కరుగుతుంది.

కొవ్వు నియంత్రణ: మునగాకులో ఉండే కొన్ని సమ్మేళనాలు శరీరంలో కొవ్వు శోషణను అదుపు చేస్తాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

శక్తి పెరుగుదల: శరీరానికి పోషకాలు అందుతాయి కాబట్టి, డల్ అవ్వకుండా రోజంతా ఉత్సాహంగా ఉండడానికి సహాయపడుతుంది.

చలికాలంలో అల్లం, వెల్లుల్లి, కొద్దిగా ఉప్పు మిరియాల పొడి కలిపి తయారుచేసే వేడి వేడి మునగాకు సూప్ తాగడం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, అదనపు బరువు తగ్గించుకోవడానికి ఒక అద్భుతమైన మార్గం.

గమనిక: మునగాకు సూప్ ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే. ఇది వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదుబీ ఆరోగ్య సమస్యలు బరువు తగ్గించే ప్రణాళికలో ఉన్నవారు నిపుణుడిని సంప్రదించాలి.

## ఒక్క మ్యాచ్ కూడా ఆడలే..

ఐసీసీ కొత్త వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ జాబితాలో కొన్ని ఆశ్చర్యకరమైన మార్పులు ఉన్నాయి. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 781 పాయింట్లతో నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నాడు. అయితే, పాకిస్తాన్ వెటరన్ బ్యాట్స్‌మన్ బాబర్ అజామ్ తన పేలవమైన ఫామ్ కారణంగా దిగజారాడు. అయితే, ఒక్క మ్యాచ్ కూడా ఆడని విరాట్ కోహ్లీ పైకి ఎగబాకాడు.తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్ తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్ 764 పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్ 746 పాయింట్లతో మూడవ స్థానంలో ఉన్నాడు. భారత వన్డే జట్టు ప్రస్తుత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ 745 పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు.ఇదిలా ఉండగా, విరాట్ కోహ్లీ ఇప్పుడు 725 పాయింట్లతో ఐదవ స్థానానికి చేరుకున్నాడు. ముఖ్యంగా, ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్ తర్వాత, అతను ఏ వన్డేలు ఆడలేదు. అతని పాయింట్లు కూడా మారలేదు. అయితే, గత ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానంలో ఉన్న కోహ్లీ ఇప్పుడు ఐదవ స్థానానికి చేరుకున్నాడు.నిజానికి, పేలవమైన ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న బాబర్ ఆజం వన్డే ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు దిగజారాడు. 709 రేటింగ్ పాయింట్లతో, బాబర్ ఇప్పుడు ఐదవ స్థానం నుంచి ఏడవ స్థానానికి పడిపోయాడు. అంటే విరాట్‌తో పాటు, శ్రీలంకకు చెందిన చరిత్ అసలంక కూడా ఒక స్థానం ఎగబాకి ఏడవ స్థానం నుంచి ఆరవ స్థానానికి చేరుకున్నాడు.బౌలర్ల వన్డే ర్యాంకింగ్స్‌లో రషీద్ ఖాన్ అగ్రస్థానంలో ఉండగా, దక్షిణాఫ్రికాకు చెందిన కేశవ్ మహారాజ్ రెండవ స్థానంలో ఉన్నాడు. ఇదిలా ఉండగా, ఇంగ్లాండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ రెండు స్థానాలు ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు.టీం ఇండియా గూగ్లీ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కూడా ఏడో స్థానం నుంచి ఆరో స్థానానికి ఎగబాకాడు. ప్రస్తుతం టాప్ 10లో ఉన్న ఏకైక భారత బౌలర్ కుల్దీప్ యాదవ్. అతని తర్వాత రవీంద్ర జడేజా 13వ స్థానంలో, మహమ్మద్ సిరాజ్ 16వ స్థానంలో ఉన్నారు.



## మీ సొంత గడ్డపై మీకే చుక్కలు చూపిస్తాం..

ఆరు సంవత్సరాల నిరీక్షణ తర్వాత, కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో టెస్ట్ క్రికెట్ తిరిగి పునరాగమనం చేస్తోంది. నవంబర్ 14, శుక్రవారం ఈ చారిత్రాత్మక మైదానంలో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది. అలాగే, 15 సంవత్సరాల తర్వాత ఈడెన్ గార్డెన్స్‌లో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. ఆ మ్యాచ్‌లో టీమిండియా సులభంగా గెలిచింది. కానీ ఈసారి అది అంత సులభం కాదని తెలుస్తోంది. సిరీస్ ప్రారంభానికి ముందు దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టులో భారత సంతతికి చెందిన స్పిన్నర్ కేశవ్ మహారాజ్ చేసిన ప్రకటన దీనికి కారణం.భారత్‌ను ఓడించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం..

నిజానికి, దక్షిణాఫ్రికా 15 సంవత్సరాలుగా భారతదేశంలో టెస్ట్ మ్యాచ్ గెలవలేదు. కాబట్టి, సౌతాఫ్రికా జట్టు ప్రముఖ స్పిన్నర్ కేశవ్ మహారాజ్ ప్రకటన దక్షిణాఫ్రికా జట్టు ఈ పర్యటనను విజయంతో ప్రారంభించాలనే ఉద్దేశ్యాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ సిరీస్ గురించి మహారాజ్ మాట్లాడుతూ, 'మా జట్టు భారతదేశంలో భారత జట్టును ఓడించాలని నిజంగా ఎదురుచూస్తోంది. ఇది బహుశా అత్యంత కఠినమైన పర్యటనలలో ఒకటి. ఇది మా అతిపెద్ద టెస్ట్ సిరీస్‌లలో ఒకటి అని మేం భావిస్తున్నాం. మమ్మల్ని మేం అంచనా వేసుకోవడానికి ఇది మంచి అవకాశం అవుతుంది. మేం ఎక్కడ ఉన్నామో తెలుసుకోవడానికి ఇది మాకు అవకాశం ఇస్తుందని తెలిపాడు.

స్పిన్ బౌలర్లకు సహాయం..

"మేం ఉపఖండంలోని ఇతర ప్రాంతాలలో గెలవడం ప్రారంభించాం. భారతదేశంలో నిజంగా గెలవాలనే బలమైన ఆకలి, కోరిక మా జట్టులో ఉంది. పాకిస్తాన్‌లో మేం చూసినట్లుగా ఇక్కడి పరిస్థితులు స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటాయని నేను అనుకోను. వికెట్లు బాగుంటాయని నేను భావిస్తున్నాను. ఆట ముందుకు సాగుతున్న కొద్దీ స్పిన్ బౌలర్లకు సహాయం చేస్తుందని నేను భావిస్తున్నాను. మనం చూడగలిగినట్లుగా, భారతదేశం బహుశా సాంప్రదాయ టెస్ట్ వికెట్‌ను ఇష్టపడుతుంది. వెస్టిండీస్, ఇండియా సిరీస్‌లను చూసినట్లయితే, ఆ సిరీస్ కోసం మంచి వికెట్లు సిద్ధం చేస్తుంటారు. మ్యాచ్‌లు నాల్గవ, ఐదవ రోజులోకి వెళ్ళాయి. కాబట్టి, వికెట్ల విధానం మారుతోందని నేను నమ్ముతున్నాను" అంటూ చెప్పుకొచ్చాడు."భారత జట్టు పరివర్తన కాలంలో కూడా మంచి పురోగతి సాధించింది. వెస్టిండీస్ సిరీస్‌లో మనం చూసినట్లుగా వారు మంచి వికెట్లపై ఆడటం ఆనందిస్తారని నేను భావిస్తున్నాను. పాకిస్తాన్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో మేం బాగా రాణించాం. ఆ ఊపును కొనసాగించడానికి మేం ప్రయత్నిస్తాం. టాస్ ఫలితం ఏమైనప్పటికీ, మ్యాచ్‌ను మాకు అనుకూలంగా తీసుకునే ఏ అవకాశాన్ని మేం వదులుకోం" అని కేశవ్ మహారాజ్ అన్నారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..